

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 2 | ఆగస్టు | 2025 | పేజీలు : 21


# చెట్లతోనే మానవాళి మనుగడ

### రాష్ట్ర మంత్రి సీతక్క

### ములుగులో వనమహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి



ములుగు సూర్య ప్రతినిధి, ఆగస్టు 1 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రస్తుత ఆధునిక సమాజం లో విపరీత పోకడలతో వాతావరణ కాలుష్యం జరుగుతోందని, చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, స్వచ్ఛమైన గాలి పీల్చితేనే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలు అని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క శుక్రవారం ములుగు మండలం ఇంచర్లలోని ఏకో పార్కులో కలెక్టర్ దివాకర టీఎస్, ఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, మిగతా 2లో..



# కెనాల్ మట్టి అక్రమ రవాణా

### పర్మిషన్ల పేరుతో దర్జాగా మొరం దందా..పట్టించుకోని అధికారులు..!

### పర్మిషన్ గోరంత.... తీసేది కొండంత....!

### అధికారులు పర్మిషన్ ఇచ్చింది నార్లవాయి శివారులో
### తీసేది చెన్నారావుపేట మండలం లింగాపురం శివారులో

### కెనాల్ మట్టిని కాపాడి సంపద పెంచాలని స్థానిక ప్రజల డిమాండ్

### వనరులు వృక్ష సంపద కనుమరుగవుతున్న అధికారులు పట్టించుకోరా....?

సంగెం, ఆగస్టు 01 (మేజర్ న్యూస్ సూర్య): అడ్డు అదుపు లేకుండా మట్టి దందా కొనసాగుతుంది. ముఖ్యంగా కెనాల్ మట్టి అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నించిన అడ్డుకున్నా ఆగేది లేదన్నట్టుగా యథేచ్చగా పెద్ద ఎత్తున జరుగుతోంది. మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా క్షేత్రసాయిలో మిగతా 2లో..

### బయో మిథనైజేషన్, బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు

## ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం

### వర్చువల్ గా సమావేశం నిర్వహించిన ఎన్ఐయుఏ డైరెక్టర్

### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్

2లో











## బయో మిథనైజేషన్, బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం

వరంగల్ టౌన్, ఆగస్టు 01 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లో బయో మిథనైజేషన్ బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం కుదుర్చుకుంది. ఇట్టి ఒప్పందానికి సంబంధించి శుక్రవారం వర్చువల్ గా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ డెబోలినా కుందూ డిల్లీ నుండి నిర్వహించిన దృశ్య మద్య సమీక్షలో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎన్ఐయుఏ డైరెక్టర్ మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణలో భాగం గా జీ డబ్ల్యూ ఏం సి, కేంద్ర ప్రభుత్వ విభాగానికి చెందిన ఎన్ఐయుఏ తో బయో మిథనైజేషన్ బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కొరకు మెమోరండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎం ఓ యు) అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కమిషనర్ నగర స్థితి గతులను వివరిస్తూ నగరవ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 404 టన్నుల చెత్త ఉత్పత్తి కావడం అవుతుందని, అట్టి చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి యూనిట్లు ఎంతో ఉపయుక్తమని ఇందుకు సంబంధించి ఎన్ఐయుఏ వారికి నగర శానిటేషన్, చెత్త నిర్వహణ కు సంబంధించి సమగ్ర సమాచారం అందజేస్తామని తెలిపారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండరింగ్ ప్రక్రియ నిర్వహించి డిపిఆర్ ను సిద్ధం చేసి ఒక ఏజెన్సీ ను నగరం లో సూచించిన విధానాలను అమలు చేయడానికి కేటాయిస్తారన్నారు. ఏజెన్సీ నిర్ణయం జరిగేవరకు ఎన్ఐయుఏ బల్దియా కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, డి ఈ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవాళి మనుగడ

మొదటి పేజీ తరువాయి..

టీజీఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25వేల మొక్కలు నాటాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయ మని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఎకో ప్రాంతంలో వాచ్ టవర్, వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా ప్రజల ఆయుష్షు పెరుగుతుందని, అడువులను కాపాడే విషయంలోతగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాను అటవీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణాన్ని కాపాడుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏపీడీ వెంకటనారా యణ, ఎఫ్ఆర్ఓలు, ఎఫ్డిఓలు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

### రామప్ప నుంచి లక్కవరం వరకు కాలువతో రెండు పంటలకు సాగునీరు అందిస్తాం : రాష్ట్ర మంత్రి సీతక్క

రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం





కట్టుబడి పనిచేస్తోందని, రామప్ప నుంచి లక్నవరం సరస్సు వరకు ప్రత్యేకంగా కాలువ నిర్మాణం చేపట్టి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సు నీటిని మంత్రి పంట కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రామప్ప నుంచి లక్కవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వీకులు ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తవ్వించి సాగునీరు, తాగునీరు అందించేవారని, వారి ఆచారాలను అనుసరించి, గ్రామీణాభివృద్ధిని ఊహించుకోగలిగే ప్రణాళికలతో పని చేస్తున్నామన్నారు. చెరువుల్లో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందని, అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ మట్టి అక్రమ రవాణా



### రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు స్పందించి అక్రమ మొరం వ్యాపారులను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలి

### సంగెం మండల ప్రజల డిమాండ్

మొదటి పేజీ తరువాయి..

ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. రెండు మండలాల శివారు ప్రాంతాలో ఉదయం నుండి సాయంత్రం వరకు మటి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మటే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి కోట రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుసున్నా ఈ మటి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది.టిప్పర ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. వివరాల్లోకి వెళితే..సంగెం మండలంలోని నార్లవాయి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ మొరం,మట్టి తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.కేనాల్ పై ఎక్కడ మొరం కనిపించినా పర్మిషన్ల పేరుతో రేయింబవాళ్ళు మాయం చేస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతోంది.అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతుండడంతో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినబడుతు న్నాయి.కెనాల్ పై మొరం కనపడిన వారం తిరిగి చూసేసరికి మాయం చేస్తు న్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తుండగా,వీ రిని పట్టుకోకుండా ఉండేందుకు సంగెం మండలానికి చెందిన అధికార పార్టీలోని నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం..మొరం మాఫియాతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం లాభపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మొరం మాఫియా ఆగడాలు మితిమీరడంతో వనరులు,వృక్ష సంపద కనుమరుగవుతున్నది.కెనాల్ ప్రక్కకు ఉన్న పెద్ద పెద్ద చెట్లను జేసీబీలు హిటాచీలు పెకిలించి మరీ మొరం తవ్వకాలు చేపడుతున్నారు.మట్టిని తరలించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులపై ఒత్తిడి తెస్తూ అధికారులకు నెలవారిగా మాముళ్ల ఫిక్స్ చేసినట్లు గుసగుసలు వినబడుతున్నాయి.రాత్రి కొన్ని టిప్పర్లు సంగెం మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేట్ బంకులో ఉంచి,ఉదయం కాగానే తమ అక్రమ మట్టి వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు.ప్రతినిత్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం మాఫియా టిప్పర్లు సగటున ఒక్క రోజుకు 100కి పైగా ట్రిప్పుల మోరాన్ని తరలిస్తున్నారని సమాచారం..అక్కడ ఉన్న స్థానికులకు నేతల పేర్లు చెప్పడంతో అక్రమ మొరం వ్యాపారం పై ఫిర్యాదులు రావడం లేదు.అక్రమ మొరం వ్యాపారం జరిగేందుకు పై నుండి కింది స్థాయి వరకు బలమైన వ్యక్తుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది.రెవెన్యూ చట్టాలు అక్రమ మొరం మాఫియాకు వర్తించినట్టు ఉన్నాయి.ప్రతిరోజు మట్టి రవాణా జోరుగా సాగుతూనే ఉంది.

### స్థానికులను బెదిరింపులు

నార్ల వాయి శివారు లో ఉన్న కెనాలి కాలువ మట్టిని అక్రమ దందా యథేచ్ఛగా సాగుతుంది. అడిగేవారు లేకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ప్రశ్నించిన స్థానికులను అనుమతి ఉందంటూ అదరగొడుతున్నారు. పగటి వేళల్లో లారీల ద్వారా మట్టి తరలింపు క్రమంలో దుమ్ము దూళి వల్ల గ్రామంలో ప్రశాంతత కోల్పోతున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇదే అదనుగాఅక్రమార్కులు కోట్ల రూపాయల విలువచేసే మట్టిని ఖాళీ చేస్తున్నారు. దీంతో దందా నడిపిస్తున్నదెవరు ..?అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది ..? ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు ప్రజలలోసర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

### ధ్రువ పత్రం చూపిస్తూ అనుమతులకు విరుద్ధంగా....!

కెనాల్ కాలువ మట్టిని యథేచ్ఛగా కొద్దిమంది కనుసైగల్లో అక్రమ మట్టి రవాణాకు ఆజ్యం పోస్తుంది. కాల్వకు ఇరువైపులా ఉన్నటువంటి మట్టిని ఎత్తుకుపోయే వారికే కోట్ల రూపాయల ఆదాయం కలుగుతుంది. ఈ అక్రమ రవాణా పై ఒక శాఖ పేరు చెప్తే మరో శాఖ పేరుతో తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్ప ఎవరు కూడా అడ్డుకట్ట వేసిన దాఖలాలు కనిపించడం లేవంటూ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతులు పొందినట్లు ఒక ధ్రువపత్రం చూపిస్తూ అనుమతులకు విరుద్ధంగా పగటి పూట లారీలతో అక్రమ మట్టి రవాణా జరుగుతుంది. భవిష్యత్ తరానికి అత్యవసరం ఏర్పడితే ఈ మట్టి కనుచూపుమేరా కూడా కనబడకుండా పోతుంది అంటున్నారు రైతులు. మా గ్రామం నుండి మట్టి సరఫరా చేస్తూ లక్షల కోట్లు సంపాదిస్తున్నారు. మా గ్రామాలకు ఉపయోగపడితే తప్ప ఇతరులకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారు అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ముమ్మిడివరం నుండి చింతలపల్లి రోడ్లు చిందర వందర..

అధిక బరువుతో కూడినటువంటి టిప్పర్లు అక్రమ మట్టి రవాణా చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ చిందరవందరగా అవడంతో గ్రామస్తుల కు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల క్రితం పోసిన బీటీ రోడ్డు ఇప్పుడే పాడవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం పూట రైతులు వెళ్లే మార్గాల నుండి పెద్ద పెద్ద టిప్పర్లు రవాణా చేయడంతో అసలే నాణ్యత లేనటువంటి బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోతున్నాయి. చిన్న చిన్న మోరీలు కూడా పగుళ్లు పట్టి ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఈ అధిక బరువుతో వెళ్లినటువంటి టిప్పర్లను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు .

### చర్యలు చేపట్టే శాఖ ఏది...?

అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణా పై చర్యలు చేపట్టే శాఖ ఏదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కెనాలి కాలువకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికార యంత్రాంగం అనుమతులు ఇస్తున్నప్పటికీ ఒకవైపు పలుమార్లు పోలీస్ శాఖ పలుమార్లు రెవెన్యూ శాఖ టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసిన దాఖ లాలు కూడా లేవు. కానీ కొన్ని సమయాల్లో మాత్రం ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికార యంత్రం నిమ్మకుండి పోవడానికి కారణం ఏంటిదో తెలియడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఈ మట్టి మాఫియాను అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నీతి అయోగ్ లక్ష్యాలను చేరుకోవాలి

### చిట్టచివరి గొత్తికోయల అభివృద్ధికి కృషి చేయాలి

### కన్నాయిగూడెంలో కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు రూరల్ , ఆగస్టు 1(మేజర్ న్యూస్ సూర్య) : కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నీతి అయోగ్ లక్ష్యాలను సంపూర్ణంగా సాదించేందుకు అధికారులు కృషి చేయాలని, చిట్టచివరి గొత్తికోయ గూడాలలో మౌళిక వసతుల కల్పన, ఇతర అంశాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో ములుగు జిల్లా కన్నాయిగూడెం ఆకాంక్షా బ్లాక్, సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన దేశంలోని 500 ఆస్పిరేషనల్ బ్లాకులలో కన్నాయిగూడెం బ్లాక్ ఒకటని అన్నారు. సమిష్టి కృషి ఫలితంగా అభివృద్ధి సూచికలలో గణనీయమైన ప్రగతిని సాధించామని తెలిపారు. సంపూర్ణత అభియాన్ అంటే కేవలం లక్ష్యాలను చేరుకోవడం కాదని, ప్రతీ గ్రామంలో,







ప్రతీ ఇంటిలో సంపూర్ణ అభివృద్ధిని సాధించడమన్నారు. ప్రభుత్వ అధికారులు, ఫ్రంట్లైన్ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరి సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేవలం విధులను నిర్వర్తించడమే కాకుండా కన్నాయిగూడెం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో, అవగాహన కల్పించడంలో, క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక రంగాలలో విశేష కృషి చేసిన జిల్లా, బ్లాక్ స్థాయి అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎంపీడీవో అనిత, ఎంపీఓ సాజిద, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ రవీష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ దివాకర టీఎస్ ములుగు మండలం దేవగిరిపట్నంలోని మైనారిటీని రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వంటగది, వసతి, సరుకుల గదులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిసిపాల్ శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ లో తాత్కాలికంగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు నిర్ణయం

### స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను స్టేడియంలో వసతి సౌకర్యాల పై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలనీ అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే వెంటనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తో త్వరితగతిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఆగస్టు నుండే స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని , అలాగే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు క్రికెట్ స్టేడియం, స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. బిసిసిఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అందులో భాగంగానే జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని తాత్కాలికంగా ప్రారంభించడానికి ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఆగస్టు నెలలోనే స్పోరట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, స్పోరట్స్ అథారిటీ, కుడా, మున్సిపల్ అధికారులు, నాయకులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు..



## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య: తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారంప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సంబంధిత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జరుపుకుంటామని ఈ సంవత్సరం థీమ్ 'తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి' గా నిర్ణయించారని దానికి అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.వారోత్సవం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు, పాలసీ నిర్ణేతలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. తల్లిపాల ప్రారంభంలో ఆలస్యం, ఉద్యోగ సమయంలో తల్లులకు మద్దతు లోపాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తగిన విధాన మార్పులకు దారితీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జయంతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల సందర్శనలతోపాటు తల్లులకు మద్దతు, కౌన్సెలింగ్, తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ , సిడిపిఓలు విశ్వజ ,స్వాతి , పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ సుమలత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రైతులతో కలెక్టరేట్ లో నిర్వహించిన ఆర్బిట్రేషన్ పూర్తి

గీసుగొండ ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గీసుకొండ మండలం ఊకల్ గ్రామ రైతులతో శుక్రవారం ఆర్బిట్రేషన్లో లో కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమక్షంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన 15 మంది రైతులతో ఫైనల్ ఆర్బిట్రేషన్ నిర్వహించి అవార్డు చేశారు.ఈ ఆర్బిట్రేషన్లో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, నేషనల్ హైవే మేనేజర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొన్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన



తొర్రూర్ ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాద్లోని గాంధీ భవన్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను స్వీకరిస్తూ అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు అన్నారు. ప్రజలతో కలిసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను

# త్వరితగతిన మంజూరు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన యూనిట్లకు వచ్చిన దరఖాస్తులు, పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అనుమతులు, ఆయా శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. టీ ప్రైడ్ పథకం కింద ఆరు యూనిట్లకు సబ్సిడీ మంజూరైందని జీఎం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన చట్టపరమైన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం దరఖాస్తులను త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం గురించి వివిధ కులవృత్తుదారులకు, యువతకు అవగాహన కల్పించి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ గురించి నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి ఉపాధి అవకాశాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంతో అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపన పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో డిఆర్డిఓ వైవి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎంపీఓ వేణుగోపాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డిటిడిఓ ప్రేమకళ, టీజీఐపీసీ మేనేజర్ మహేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, కుడా, సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ను

ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి , ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి,





సిబ్బంది రిజిస్టర్ ను మందుల నిలువలను పరిశీలించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద ఉన్న లక్ష్యం ఎంత, ఇప్పటివరకు ఎంతమంది స్క్రీనింగ్ చేశారు, ఎంత మందికి ఎక్స్రే లు చేశారు అని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ఓపి నమోదు అవుతుంది, ఇప్పటి వరకు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి కేసులను ఏమైనా గుర్తించారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగామ పట్టణంలోని హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ,ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ తనిఖీ చేసి స్టాకు వివరాలను, ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను షాప్ యజమాని అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఉన్న ఎకరాలను బట్టి యూరియా అమ్మాలని, అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియాను అమ్మకూడదన్నారు.అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని, రైతులను ఇబ్బంది పెట్టొద్దని,ఏ రోజు ఎంతమంది రైతులకు అమ్ముతున్నారో స్పష్టంగా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. జనగామ పట్టణ సుందరీకరణ లో భాగంగా హైదరాబాద్ రోడ్డు వైపు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,అలాగే రెండో వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో ఇసుక, మొరం తదితర అంశాలలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతుందా అని అడిగి తెలుసు కున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జిల్లాలో ఎరువుల కొరత లేదు

పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

ఆస్పత్రికి వచ్చే ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూడాలి

ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

పిఎసిఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పశువుల ఆసుపత్రి,

తాసిల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



గణపురం రూరల్ ఆగస్టు01 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రి , తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములుతనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరుగకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగారు ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పశు వైద్య శాలను తనిఖీ చేశారు. పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు. ఈ సందర్భంగా గొర్రెల వైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కాలెక్టర్ కు గొర్రె పిల్లను బహుకరించారు.₹వ్యాధులతో బాధ పడే ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలతో మేరకు క్రమం తప్పక మందులు వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష కు సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూము ను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష,పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఆరేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ నగరంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను , అన్ని తరగతి గదులను, పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఆవరణలో కలుపు, పిచ్చి మొక్కలు ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల చేత హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను చదివించి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. యూనిఫామ్స్ నోట్ బుక్స్ వచ్చాయని అంటూ వాకాబు చేశారు. పదవ తరగతి విద్యార్థి యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించిన కలెక్టర్ సంబంధిత ఉపాధ్యాయుని యూనిఫామ్ లేనిది అనుమతించ కూడదని తెలుపుతూ విద్యార్థి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడి యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యత ను గురించి కలెక్టర్ వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణ ఉండేలా చూసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# నిర్మాణాలను కూల్చివేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారు

**అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులు**

**అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పని చేస్తే చూస్తూ ఊరుకోం**

**రైతు కుటుంబానికి అన్యాయం జరిగిందని**
**నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తారా**

**మహిళా అని చూడకుండా బూతులు తిడుతారా**

**అవినీతి పురుషుడైన మున్సిపల్ కమీషనర్ ని సస్పెండ్ చేయాలి**

**రైతు ఓదెలు కు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాడుతుంది**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**
**కూల్చివేత భాదిత కుటుంబానికి పరామర్శ**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 01 మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణాలను కూల్చివేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు.మంజూరునగర్ లో గత 30 ఏండ్లు గా బర్ల ఫామ్ పెట్టుకుని, పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కూరాకుల ఓదెలు - లలిత బర్ల ఫామ్ ను కూల్చి వేయగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బర్లను తోలి నిరసన తెలిపిన రైతు ఓదెలు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఇంటి వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి గండ్ర సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కూరకుల ఓదెలు యొక్క పశువుల కొట్టాన్ని చాలా దుర్మార్గంగా,ఈ రాష్ట్రంలో చట్టమే లేదన్నట్లు,నేను చెప్పేదే చట్టం అన్నట్లు కూలగొట్టడం జరిగిందని. గురువారం పోలీసు, మున్సిపల్ అధికారులు ఇంత విచ్చల విడిగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు పోలీసు అధికారులు చట్టాన్ని కాపాడాలి కానీ భూపాలపల్లి లో ఒక్కరి మోచేతి నీళ్ళు తాగడం సరికాదని భూపాలపల్లి లో చాలా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ హెడ్ క్వార్టర్లోనే ఉన్నారని కూత వేటు వెళ్ళే దూరంలో ఇంత దుర్మార్గం జరుగుతుంటే ఐపీఎస్ అధికారి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బాధితులు చెప్తున్నారు. కొందరు పోలీసు అధికారులు ఎమ్మెల్యే కార్యకర్తగా పనిచేయాలనుకుంటే యూనిఫాం తీసి చేయాలని, లేదంటే ఖాకీ డ్రెస్ వేసుకుంటే పోలీసులుగా వ్యవహరించాలని అన్నారు. .ఎమ్మెల్యేకి అనుచరులుగా పనిచేయడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే ఏది చెపితే అది చేయడం సరైన పద్ధతి కాదని ఈ స్కూల్ కి భూమి దానం చేసిన మోహినోద్దీన్ ఈ స్కూల్ బాట కోసం ఆనాడే 12 ఫీట్ ల రోడ్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.ప్రైవేట్ ప్రాపర్టీలో దౌర్జన్యంగా రోడ్డు వేయడానికి మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు ఇక్కడ ఉన్న ఎకరం భూమికి సంబంధించిన ప్రవేట్ వ్యక్తులకు లాభం చేయడం కొసం దుర్మార్గంగా రోడ్డు వేయడం ఏంటని అన్నారు.ఈ భూమిలో ఎమ్మెల్యేకు వాటా ఉందా ఆయన కార్యకర్తలకు ఉందా లేక పోలీస్ అధికారులకు ఉందా , రెవెన్యూ అధికారులకు వాటా ఉందా,లేక మున్సిపల్ అధికారులకు వాటా ఉందా అని ప్రశ్నించారు. అమాయకులైనవంటి నోరులేనటువంటి వ్యక్తులను ఎంత ఘోరంగా ఇబ్బంది పెట్టడం ఏదైతే ఉందో మంచి పద్ధతి కాదు.వారు అనుకుంటూ ఉండవచ్చు అధికారం శాశ్వతంగా ఉంటుంది, సీఐగా ఎప్పటికి ఉంటామని మేం చెప్తా ఉన్నాం ఇలాంటి దుర్మార్గాలు చేస్తే మాత్రం ఖచ్చితంగా ఎవరికైతే అన్యాయం చేస్తారో వారి పక్షాన మేము ఉంటాం వారికి అండగా ఉంటాం వారి మీద చొట్ట పరంగా న్యాయపరంగా చేయాల్సినటువంటి న్యాయం చేస్తాం అందుకు కావాల్సిన ప్రోసిడింగ్స్ మా పార్టీ తరపున టేక్ ఆఫ్ చేస్తాం. ఎవరిచ్చారండి వీళ్ళకి ఈ అధికారం పట్టా ల్యాండ్లో ప్రవేట్ ప్రవర్తిలో రోడ్డు వేసే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ఎవరైతే రైతు యొక్క పశువుల కొట్టం కొలగొట్టారు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన చేస్తే వారిని అరెస్టు చేసి రాత్రి 12 గంటలకు వదిలిపెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులను హెచ్చరిస్తున్నాను తక్షణమే వారి యొక్క బర్ల షెడ్డును నిర్మించి వారికి అండగా ఉండకపోతే కబడ్డార్ మేం తప్పకుండా ఇది ఎండింగ్ అయ్యేవరకు వారికి న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతామని తెలియజేస్తున్నాం. జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నాం మున్సిపల్ కమిషనర్ కు ఇంత విస్తృతమైన అధికారాలు ఎవరు ఇచ్చారుమున్సిపల్ కమిషనర్ ను నేను గతంలో శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఇతనిపై అవినీతి ఆరోపణలు డిజిల్ అక్రమంగా తీసుకోవడం, చేయని పనులు చేసినట్టుగా బిల్లులు పెట్టుకోవడం, డబ్బులు డ్రా చేస్తున్న సందర్భంగా మున్సిపాలిటీ ఆ రోజు సరెండర్ చేయడం జరిగిందని. ఆరోజు సరెండర్ చేస్తే ఉద్యోగంలో ఇబ్బందులు వస్తాయని రిక్వెస్ట్ చేసుకుని లాంగ్ లీవ్ పెట్టి ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయిన వ్యక్తిని మళ్లీ ప్రభుత్వ మారగానే ఈ అవినీతి అధికారిని తీసుకొచ్చి ఇక్కడ పెట్టడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు అవినీతిపరుడు గా అధికారి మరి ఈరోజు అవినీతిలో వాటా ఇస్తానని అధికార యంత్రంగానికి చెప్పిండా, లేక ఇక్కడ ఉన్నటువంటి నాయకుని ప్రసన్నం చేసుకొని ఈ పోస్టింగ్ తీసుకున్నారో తెలియదు కానీ ఈ రోజు ఆయన వచ్చిన తర్వాత అవినీతి విలయ తాండవం చేస్తుందని మున్సిపాలిటీలో ఎక్కడా కూడా చెత్త తీసిన దాఖలలు లేవు,ఎక్కడా కూడా పారిశుధ్య పనులు జరగడం లేదు, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు లేరని ఓదెలుకి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీసుల విస్తృత తనిఖీలు



జనగామ టౌన్ ,ఆగస్టు 01 ,మేజర్ న్యూస్( సూర్య ): జనగామ పట్టణం లోని చౌరస్తాలో సీఐ పీ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విస్తృతంగా తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఓవర్ లోడుతో 18 మంది ప్రయాణికులతో వెళుతున్న మినీ ట్రక్కు ను నిలిపి డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో వాహనాన్ని సీజ్ చేసి అందులో ప్రయాణిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జనగామ చౌరస్తాలో సరైన వాహనా పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను వాహనం వెంట ఉంచుకోవాలని తెలిపారు. తనిఖీలలో ఎస్ఐలు రాజేష్ కుమార్, చెన్నకేశవులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# సర్వే నిర్వహించడానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయండి

### పైలెట్ ప్రాజెక్టుగా వర్ధన్నపేట ఎంపిక

### కేంద్ర భూ వనరుల శాఖ కార్యదర్శి మనోజ్ కుమార్

### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య: సర్వే చేయడానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని కేంద్ర భూమనుల శాఖ కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర భూ వనరుల శాఖ కార్యదర్శి మనోజ్ కుమార్ పైలెట్ ప్రాజెక్టు కింద భూముల డిజిటల్ రికార్డుల కోసం చేపట్టిన 'నక్ష సర్వే' పై సంబంధిత కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి




మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద 157 మున్సిపాలిటీలను ఎంపిక చేయగా తెలంగాణలో 10 మున్సిపాలిటీలు, ఎంపిక కాగా అందులో వరంగల్ నుండి వర్ధన్నపేట ఉందని అన్నారు. పైలట్ కార్యక్రమం మొదటి దశలో ఏరియల్ సర్వే పూర్తయిన నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీల సెక్టార్ల ల్యాండ్ డిజిటలైజేషన్ ప్రాజెక్టు గురించి సమీక్షించారు. నక్ష ప్రాజెక్ట్ లో చేయవలసిన పనుల గురించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి ఏర్పాటు చేసిన శిక్షణ బృందాలచే ఇంటింటికి తిరిగి సర్వే చేయుటకు రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ సుధీర్, ల్యాండ్ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్య పై

# అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు1,మేజర్ న్యూస్ (సూర్య):ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్య పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో చిన్నగూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడా నికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి.హెచ్.సి ప్రతి పాటశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు



న్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు.





## కాజీపేట ఉర్సు దర్గా ఉత్సవాలకు

## పకడ్బందీగా ఏర్పాటు చేయండి



హనుమకొండ, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 20వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించే కాజీపేట ఉర్సు ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్, బల్దియా అధికారులు, దర్గా పీఠాధిపతి తనయునితో కలిసి దర్గా, పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 20, 21, 22 మూడు రోజులపాటు జరిగే ప్రసిద్ధ గాంచిన ఖాజిపేట అఫ్జల్ బియాభాని దర్గాకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారని, వారి సౌకర్యార్థం ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య పనులు, టాయిలెట్ల మరమ్మత్తులు, మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి తనయుడు సయ్యద్ భక్తియార్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, మాధవి లత, డి ఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



### తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్

వేలేరు, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థుల రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో నమోదు చేస్తున్న విద్యార్థుల అటెండెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. తనిఖీలలో భాగంగా పలు తరగతి గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్య, రాత పుస్తకాలు అందాయా అని, క్లాసులు బాగా చెబుతున్నారా, భోజనం ఎలా ఉంటుంది, ప్రిపరేషన్ ఏ విధంగా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. డిజిటల్



విధానంలో హిందీ క్లాసును నిర్వహిస్తుండగా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ తో పాటు అక్కడి పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన కూరగాయలను పరిశీలించారు. గురుకుల విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాల గురించి క్యాటరింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను ఏ విధంగా ఉన్నాయని తనిఖీ చేశారు. కూరగాయలు, ఇతర నిత్యావసరాలు బాగుండాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివిధ అంశాల గురించి ప్రిన్సిపల్ రౌతు అజయ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

### అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వేలేరు మండలం శాలపల్లి లోని ఎంపీపీఎస్ పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయురాలు బోర్డుపై పాఠ్యాంశానికి సంబంధించిన విషయ వివరాలను విద్యార్థులతో చదవమని చెప్పగా విద్యార్థులు చదివారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాగా చదువుతున్నారని, మధ్యాహ్న భోజనం చేశారా అని కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాల మొత్తం విద్యార్థుల సంఖ్యను ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకుని పాఠశాలకు సంబంధించిన పలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

శాలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూర్తయి ప్లాస్టరింగ్ పనులు సాగుతుండగా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల సంఖ్యను అడిగి తెలుసుకుని వారి శారీరక బరువు, ఎత్తు ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి ఎంతమంది గర్భిణీలు వస్తుంటారని, వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా అని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బరువు పెరిగే విధంగా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ భాస్కర్, ఆర్ఐ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు గవర్నర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ స్వీకరించనున్న జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, మేజర్ న్యూస్ (సూర్య): నేడు గవర్నర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వీకరించనున్నారు.2024 జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో భాగంగా మొదటి త్రైమాసికంలో ఏ ఎన్ సి కోసం నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీల 100 శాతం, బ్లాక్లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే డయాబెటిస్ కోసం పరీక్షించబడిన వ్యక్తుల 100శాతం, బ్లాక్లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే రక్తపోటు కోసం పరీక్షించబడిన వ్యక్తుల 100శాతం, ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండా అనుబంధ పోషకాహారం తీసుకుంటున్న గర్భిణీ స్త్రీల శాతం, ఆరోగ్య కార్డుల శాతం,బ్లాక్ మొత్తం ఎస్ హెచ్ జి లకు వ్యతిరేకంగా రివాల్వింగ్ ఫండ్ పొందిన ఎస్ హెచ్ జి ల శాతం, అగ్రికల్చర్ థీమ్స్, సోషల్ డెవలప్మెంట్ థీమ్స్ లలో జిల్లాలోని గంగారం మండలం ఆరు పారామీటర్లలో ఉత్తమ ప్రతిభ కనబరచి 5 సంతృప్తమైన సూచికలను సాదించినందులకు గాను రాష్ట్ర స్థాయిలో నీతి ఆయోగ్ సంస్థ సిల్వర్ మెడల్ ప్రకటించింది.అందుకుగాను తెలంగాణ గవర్నర్ గారి అధ్యక్షతన సంపూర్ణ అభియాన్ సమ్మన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఆగష్టు 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ లోని ప్రజా దర్బార్ హాల్ లో జరుగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని అవార్డును స్వీకరించనున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### - స్పెషల్ ఆఫీసర్, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

### - ములుగు కలెక్టరేట్ లో సమీక్ష



ములుగుసూర్య ప్రతినిధి, ఆగస్టు 1(మేజర్ న్యూస్ సూర్య) : జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని స్పెషల్ ఆఫీసర్, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా నియమించిన నేపథ్యంలో ఆయన శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఫీవర్ వార్డును పరిశీలించి జ్వరంతో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని, వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖతో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మారుమూల గ్రామాలలో దోమల నియంత్రణకు యాంటీ లార్వా స్ప్రే చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాలు వేసి దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీరాజ్ జిల్లా, మండలాధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ పరచుకొని గ్రామాలలో పరిశుభ్రతను కాపాడాలన్నారు. మురికి కాలువలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, కాలువలపై ఆంటీ లార్వా స్ప్రే చేయాలన్నారు. దీంతోపాటు క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామస్తులకు సరఫరా చేయాలని, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటి సందర్శన చేసి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డీపీవో దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఏరియా ఆస్పత్రి ఏటూరు నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

### అజ్మీర భవాని ప్రసాద్

మల్హార్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మీర భవాని ప్రసాద్ ఈనెల 3, 4 తేదీల్లో జేఎన్ఎస్ హన్మకొండలో జరగబోయే 11వ రాష్ట్రస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు. గత నెల 29 న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పూర్ణచందర్ రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు, ఉపాధ్యాయులు సతీష్, రమేష్, నాగేశ్వరరావు, సారయ్య, మధుబాబు, కిరణ్ తాజుద్దీన్, రాజేందర్, దేవేందర్, రాజేందర్ , ప్రదీప్ విజయలక్ష్మి, లలిత, శైలజ తదితరులు అభినందించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...కేసు నమోదు



వెంకటాపురంనూగూరు ఆగస్టు 1 సూర్యా మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శాంతి నగర్ లో చోటుచేసుకుంది. స్థాని క ఎస్ఐ కొప్పల తిరుపతిరావు అందించిన వివరాల ప్రకారం .మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మడకం విజయ్ ( 42 ) శుక్రవారంనాడు మధ్యాహ్నం 1:00 గం,,ల సమయంలో శాంతినగర్ లోని ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ వద్ద సీలింగ్ ఫ్యాన్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై అపస్మారపు స్థితిలోకి వెళ్ళగా వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వెంకటాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరిశీలించి మృతుడైన విజయ్ అప్పటికే చనిపోయినాడని నిర్ధారించినారని మృతుడి భార్య అయిన మడకం భాగ్యలక్ష్మి పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగాకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొప్పల తిరుపతిరావు తెలిపారు. విజయ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## చింతకానిలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏఎంసి చైర్మన్



కాటారం, ఆగస్టు 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చింత కాని గ్రామపంచాయతీలో పలు బాధిత కుటుంబాలను కాటారం ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య పరామర్శించారు. ఇటీవల అప్పుల బాధతో మరణించిన రైతు గోల్కొండ పోచయ్య కుటుంబాన్ని పరామర్శిం చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇం టికి వచ్చిన కనకం సారయ్య , రేవెల్లి పద్మ సమ్మయ్య, ఆత్మకూరి ఎల్లయ్య కుటుంబాలను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చింతకాని మాజీ సర్పంచ్ బాబా, మాజీఎంపీటీసీ భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్ ,సత్తయ్య,వెంకటయ్య, సారయ్య,బానయ్య,స్వరూప, రమ తదితరులు ఉన్నారు.

# ప్రశిక్షణా శిబిరం మాకు కొత్త శక్తిని ఇచ్చింది



### బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్

రేగొండ, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య) : బీజేపీ ప్రశిక్షణా శిబిరం మా కు కొత్త శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, కార్యాచరణకు దిశానిర్దేశాన్ని ఇచ్చిందని బీజేపీ రేగొండ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో వరంగల్లో శుక్రవారం నిర్వహించిన డివిజన్/ మండల అధ్యక్షుల శిక్షణా శిబిరానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల ప్రతినిధిగా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ తత్వం, క్రమశిక్షణ, కార్యకర్తల సమీకరణ, ఎన్నికల వ్యూహాలు.. ఇలా ప్రతీ అంశంలో బూత్ స్థాయి నుంచి స్థానిక సంస్థల ఎన్నికల వరకు చక్కటి వ్యూహాలతో ముందుకెళ్లేలా మాకు స్పష్టత వచ్చిందని ఆయన వెల్లడించారు. రేగొండ మండలంలో బీజేపీని బలపర్చడానికి ఈ శిక్షణ మరింత శక్తినిచ్చిందన్నారు. ఈ శిబిరం ద్వారా కార్యకర్తల మధ్య ఒక కొత్త ఉత్సాహం, సమిష్టి నిబద్ధత ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎడునూతల నిశిధర్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు నాగపూరి రాజమొగిలి, జిల్లా



నాయకులు,ఇతర మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానిమ్మ పండ్ల తోట ధ్వంసం



### ముగ్గురి పై కేసు నమోదు

గీసుగొండ ఆగస్టు 01 మేజర్ న్యూస్ (సూర్య)మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజురూ చేసిన దానిమ్మ పండ్ల తోటను ధ్వంసం చేసిన ఘటన కొమ్మాల గ్రామంలో జరిగింది.బాధితుడు కన్నెబోయిన ప్రవీణ్ తెలిపిన వివరాలు ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 దానిమ్మ మొక్కలు తన చేనులో నాటుకోగా కొమ్మాల గ్రామానికి చెందిన బట్టమేకల రాజయ్య అతని కుమారులు నరేష్,సురేష్ మొక్కలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు రూ.30 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు కన్నెబోయిన ప్రవీణ్ తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా తమను ఇబ్బందులకు గురి చేస్తూ తమ భూమి కబ్జా చేయటానికి రాజయ్య అతని కుటుంబ సభ్యులు ప్రయత్నం చేస్తున్నారని గతంలో వారి పై రెండు సార్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని,అతనితో తనకు ,తన కుటుంబానికి ప్రాణ హాని వుందని పత్రిక రిపోర్టర్లతో బాధితుడు ప్రవీణ్ వాపోయారు.

తన పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.కాగా ఇదే విషయమై సీఐని వివరణ కోరగా పంట ధ్వంసం చేసిన బట్టమేకల రాజయ్య అతని కుమారులు నరేష్,సురేష్ ల పై కేసు నమోదు చేసినట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

# సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలి



## సాధించిన లాభాలపై వాటా 40 శాతం చెల్లించాలి

## కారుణ్య నియామకల్లో కార్మికులకు కన్నీళ్లే మిగిల్చారు

## బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్

భూపాలపల్లి టౌన్ ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య:సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏరియాలోని కేటీకే 1 ఇంక్లైన్ గనిపై శుక్రవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షత పిట్ కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ హాజరై మాట్లాడుతూ సింగరేణి 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగిసింది. ఇప్పటి వరకు వాస్తవ లాభాలను ప్రకటించని యాజమాన్యం వాస్తవ లాభాలు, జాప్యం లేకుండా వెంటనే ప్రకటించి 40 శాతం వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసినారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని, రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని దానిలో 33% అంటే 711.18 కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపినారు. ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని, రూ 40వేల కోట్ల వ్యాపారం జరిగిందని, గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన, కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 40% ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పూర్తి చేసి ఈ నేల మాసంలో చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. గత నేల 30, 31 న మెడికల్ బోర్డులో కార్మికులకు, సింగరేణిలో కారుణ్య నియామకాల్లో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్న బోర్డు విధానం, బోర్డు కు 57 మంది కార్మికులు హాజరు కాగా కేవలం ముగ్గురు మాత్రమే ఇన్వాలిడేషన్ కావడం విచారణకరం అన్నారు. బోర్డు లో సుటేబుల్ ఎంప్లాయిమెంట్ లేకపోవడం వాళ్ళ మైనింగ్ సూపర్ వైజర్స్ మరియు టెక్నీషన్ సోదరులకు జనరల్ అసిస్టెంట్ క్యాటగిరి 1 ఇచ్చి పూర్తిగా అన్యాయం చేస్తున్న మెడికల్ బోర్డు యాజమాన్యం.

గతంలో మెడికల్ ఇన్వాలిడేషన్ పారదర్శకంగా జరగడం లేదని యాజమాన్యం అనేక విజిలెన్స్ విచారణాలపేరుతో కార్మికులకు ఎంన్యాయం చేసిందో కార్మికులకు సమాదానం చెప్పాలి. నేడు జరిగిన మెడికల్ బోర్డులో అవినీతి లేకుండా బోర్డు నిర్వహణ జరిగింది, అని యాజమాన్యం పరదర్శకత పాటిస్తున్నామని చెపుతున్న పొంతనలేని సమాధానాలకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు మెడికల్ బోర్డు నిర్వహించడం ద్వారా వచ్చే ఉద్యోగాలు కార్మికులకు అందని ద్రాక్షగా మారుతున్నాయరూ. కార్మికులు భయందోళన చెడుతున్న దానికి బాధ్యత గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు జవాబు చెప్పాలని బిఎంఎస్ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో బిఎమ్ఎస్ బ్రాంచి కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్ , రాసకట్ల నరసింహారావు, బ్రాంచి కోశాధికారి రఘుపతి రెడ్డి , ఆర్గనైజింగ్ కార్యదర్శులు తాండ్ర మొగిలి , ఓరమ్ లక్ష్మణ్ , అల్లం శ్రీనివాస్ , భాస్కర్, కేటీకే 8 ఇంక్లైన్ ఫిట్ కార్యదర్శి అడప రాజు, ముఖ్య నాయకులు సాంబన్న లు పాల్గొన్నారు.

# ప్రథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



మల్హర్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్, వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు,వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వారి వెంట వెంట తహసీల్దార్ కె రవి కుమార్, వైద్యాధికారి డాక్టర్ రాజు, వైద్య సిబ్బంది ఉన్నారు.



# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



ఏటూరునాగారం ఆగష్టు 1మేజర్ న్యూస్ సూర్య: సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరునాగారం ను సీజనల్ డిసీసేస్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర రెడ్డి. ఐ. ఏ. యస్. సందర్శించి, సామాజిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్లు, సిబ్బందినీ ఉద్దేశించి మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులపట్ల అవగాహనను పెంపొందించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఈ రాబోయే రెండు మాసాల వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం , ఫీవర్ వార్డ్లో ,చికిత్స పొందుతున్న జ్వర బాధితుల ఆరోగ్య పరిస్థితులను మరియు వారి కేస్ షీట్ పరిశీలించి, రోగులకు గల ప్లేట్లెట్స్ సంఖ్యను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి తెలియజేశారు. అనంతరం కేంద్రంలోని ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి, హెచ్ఐవి టెస్టుల వివరాలను అడిగి తెలుసుకుని హెచ్ఐవి బాధితులకు మందులను పంపిణీ చేసి వారికి హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలని సిబ్బందికి వివరించారు. తర్వాత రక్త నిధి సెంటర్ ను ప్రసూతి వార్డును సందర్శించి, తల్లులను వారి పిల్లల ఆరోగ్యాన్ని వారికి అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డిసిహెచ్ ములుగు డాక్టర్ జగదీష్ , సూపరెంటెంట్ డాక్టర్ సురేష్, వివిధ విభాగాల అధికారులు డాక్టర్స్ మరియు ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి



ఏటూరునాగారం. ఆగష్టు 1.మేజర్ న్యూస్ సూర్య: ఏటూనాగారం మండల కేంద్రంలోని శుక్రవారం రోజున ఫంక్షన్ హాల్లో జరిగిన ఆలం భరత్ మరియు వైష్ణవిల కుమారుడైన క్రిసాయ్ మొదటి జన్మ దిన వేడుకలకు హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించిన బడే నాగజ్యోతి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో ఏటూరు నాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్ పట్టణ అధ్యక్షులు ఎండి. ఖాజా పాషా జిల్లాసీనియర్ నాయకులు తుమ్మ.మల్లారెడ్డి, సప్పిడి.రాంనర్సయ్య ,మాదరి .రామ య్య, వావిలాల. రాంబాబు,బట్టు.రమేష్,గండేపల్లి. నరసయ్య కాళ్ళ. రామకృష్ణ, మాదరి. చంద్రమౌళి, పెంచికల. లక్ష్మీనారాయణ, మాదరి. రాంబాబు, రాంబాబు కొండాయి చిన్ని,మెరుగు వెంకటేశ్వర్లు, పాలకుర్తి శ్రీనివాస్,పాయం రాకేష్,మాదరి చిరంజీవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

### పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు

మల్హర్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో నేడు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నట్లు తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మంత్రి పర్యటన పూర్తి వివరాలు వెల్లడించారు. ఉదయం 8-00 గంటలకు తాడిచెర్ల గ్రామంలో రూ 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన పిఏసీఎస్ భవన ప్రారంభోత్సవం, రూ 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రంధాలయం భవనాన్ని, రూ 15 లక్షలతో సిసి రోడ్లను,ప్రారంభోత్సవం, ఉంటుందని అలాగే తహసీల్దార్ కార్యాలయ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఆత్మీయ పౌర సన్మానం పోస్టర్ ఆవిష్కరణ




### నేడు జరిగే హలో మాల చలో పెద్దపల్లి సభను విజయవంతం చేయాలి

### మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవి భూమయ్య

మల్హర్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ రాష్ట్ర మంత్రివర్యులు జి.వివేక్ వెంకట స్వామికి ఆత్మీయ పౌరసన్మాన సభ పేరుతో నేడు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే హలో మాల చలో పెద్దపల్లి ఆత్మీయ పౌర సన్మానం సభ పోస్టర్ ను మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవి భూమయ్య శుక్రవారం మండలంలోని కొయ్యూరు ప్రధాన సెంటర్లో ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభకు మాలలతోపాటు పాటు వివిధ దళిత సంఘాల నాయకులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవి భూమయ్య, వెల్పుల శంకర్, శ్రీకాంత్, లక్ష్మణ్, సమ్మయ్య పాల్గొన్నారు.

## ప్రైవేటు ఎలక్ట్రిషియన్లు, టెక్నీషియన్లు సంయుక్త సమావేశం

### సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి ఎలక్ట్రిషన్ సంఘం డిమాండ్

వెంకటాపురం,నూగూరు ఆగస్టు1, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వెంకటాపురం వాజేడు మండలాల ప్రైవేటు ఎలక్ట్రిషియన్లు, టెక్నీషియన్లు శుక్రవారం సంయుక్త సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అమలులో ఉన్న సంక్షేమ పథకాల మద్దతుతో, వీరికి ఇందిరమ్మ ఇళ్లు సహా ఇతర పథకాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. సీనియర్





ఎలక్ట్రిషియన్ కొండపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పై చర్చ జరిగింది. అనంతరం సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చంద్రగిరి సాగర్, శెట్టిపల్లి రమేష్, శుద్ధపల్లి గంగాధర్, మర్రి సునీల్ ను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఎలక్ట్రిషియన్లు సున్నం రమేష్, శెట్టిపల్లి వెంకటేష్, సాధనపల్లి మోహన్ రావు, తోట సతీష్, కొండ రాంబాబు, పానెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 6న జరిగే వెంకటాపురం మండల బంద్ ను జయప్రదం చేయండి

### వెంకటాపురం- చర్ల రోడ్డును 100 కోట్లతో నిర్మించాలి

### ప్రజల ప్రాణాల రక్షణకై - సిపిఎం పోరాటానికి మద్దతు ఇవ్వండి

### ఆగస్టు2న నిరసన కార్యక్రమాలు ఆగస్టు 4న రాస్తారోకో

వెంకటాపురంనూగూరు ఆగస్టు 1 సూర్యా మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలం నుండి యాకన్నగూడెం వరకు పాడైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మండలం నడుస్తున్న ఇసుక ర్యాంపులకు ప్రతినిత్యం వస్తున్న వేలాది ఇసుక లారీల వల్ల వెంకటాపురం నుండి యాకన్న గూడెం వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ప్రజల అవసరాలకు వాహనాలు రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారిందని, నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో అమాయక ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అధికార, ప్రతిపక్ష నాయకులు ఇసుక కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి, కోట్ల రూపాయలు లాభాల కోసం ప్రజల ప్రాణాలను బలికుంటున్నారని విమర్శించారు మండల ప్రజలు అనేక ఏళ్లగా పోరాడి



సాధించుకున్న రహదారి సౌకర్యాన్ని వీళ్ళు సర్వనాశనం చేస్తున్నారని ఈ విధ్యాసాన్ని అడ్డుకోవలసిన ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి రహదారుల ధ్వంసం కావడానికి కారణమైందని ఆరోపించారు గడిచిన రెండు నెలలుగా ఆర్టీసీ బస్సులు మండలంలో నడవడం లేదని పార్టీ ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం కానీ ఆర్టీసీ అధికారులు గాని పట్టించుకునే దాఖలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డుపై ఆందోళన చేసినప్పుడల్లా, గోతులు పూడ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు 2022 ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డ మరమ్మతుకు ముందుగా 11 కోట్లు కేటాయించి సంవత్సరం గడిచాక ఇదే రోడ్డకు కేవలం 11 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు 23 కోట్ల రూపాయలు కేటాయించి ఆ పార్టీకి చెందిన వ్యక్తికే కాంట్రాక్టు కట్టబెట్టింది అని ఆరోపించారు 23 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు జేబులు నింపుకోవడానికి పనికొచ్చాయని తప్ప రోడ్డ నిర్మాణం సక్రమమైన పద్ధతిలో జరగలేదని ఆరోపించారు గత పాలకుల కంటే మేమేమి తక్కువా అన్నట్లుగా ఇప్పుడున్న కాంగ్రెస్, ప్రజా ప్రతినిధులు అదే దోపిడీ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు యాకన్న గూడెం వద్దనున్న రాళ్ల వాగు బ్రిడ్జి కూలిపోయి భద్రాచలం నుండి వెంకటాపురానికి రాకపోకలు బంద్ అయి నెలలు గడుస్తున్న మన నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీలకు చీమకుట్టినట్లుగా లేదని విమర్శించారు రహదారుల పునర్ నిర్మాణం కోసం, ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం సిపిఎం పార్టీ తలపెట్టిన ఉద్యమాలకు పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, కుమ్మరి శీను, కట్ల నరసింహాచారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, గొంది రమణయ్య పాల్గొన్నారు.

# కమనీయం.. స్వామివారి కళ్యాణోత్సవం

**ప్రత్యేక పూజలతో ఆలయంలో భక్తుల సందడి**

**వేద మంత్రోచ్చారణల మధ్య వేడుకలా స్వామివారి కళ్యాణం**

**స్వాతి నక్షత్రం సందర్భంగా శోభాయమానంగా జరిగిన కార్యక్రమాలు**

రేగొండ, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొడవటంచ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మికవాతావరణంలో, భక్తిశ్రద్ధలతో కమనీయంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హోమంతో వేడుకలు







ఆరంభమయ్యాయి. అనంతరం 10 గంటలకు అభిషేకం, 11 గంటలకు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించబడింది. వేద మంత్రోచ్చారణలు, ఘంటనాదాలతో ఆలయం మార్మోగింది. కళ్యాణ దర్శనార్థం గ్రామస్థులతో పాటు పరిసరాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక హారతులు, ప్రసాద పంపిణీతో అనుబంధ కార్యక్రమాలు సాగాయి. ఆలయ కమిటీ సభ్యులు పూర్తి సమర్పణతో ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజున ప్రత్యేక పూజలు, హోమాలు, కళ్యాణోత్సవం నిర్వహించడం కొడవటంచ ఆలయంలో ఆనవాయితీ. స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా సాగిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రావణ మాసం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మల్హార్, ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య :శ్రావణ మాసం పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు, మల్లారం,వల్లెంకుంట, పెద్దతూౌడ్ల, రుద్రారం. ఎడ్లపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో రెండో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడిచర్ల పెద్దమ్మ తల్లి ఆలయంలో,అలాగే కొయ్యూరు లక్ష్మీదేవర ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గాజులు,పసుపు కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి డా.పగడాల పరామర్శ



గీసుగొండ ఆగస్టు 01 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని 16వ డివిజన్ కీర్తి నగర్ కాలనీ కి చెందిన ల్యాద రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని మనవడు బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ల్యాద రాజేష్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు బాధిత కుటుంబాన్ని పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జలిగపు ప్రసన్న రాంప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మగడ్డ జాన్ విక్రమ్,జిల్లా నాయకులు గుల్లపల్లి గిరిధర్,ములుగురి శ్రీనివాస్,బూర్గుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

**డీలర్లు అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేస్తాం**

**అధిక మోతాదులో ఎరువులు వాడొద్దు**

**షాపులో ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులు తీసుకోవాలి**

**అందుబాటులో 18వేల యూరియా బస్తాలు**

**వర్ధన్నపేట ఏ.డి.ఎ జి.నర్సింగం**

గీసుగొండ ఆగస్టు 01మేజర్ న్యూస్ (సూర్య): రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడితే పంట దిగుబడి తగ్గుతుందని,చీడపీడల బాధ ఎక్కువ అవుతుందని వర్ధన్నపేట ఏడిఏ జి.నర్సింగం తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని మొగిలిచర్ల,పోతరాజు పల్లి,ఎలుకుర్తి, కొమ్మాలలోని ఎరువుల షాపులను, ఊకల్ లో ఉన్న మార్క్ ఫెడ్ గోదామును వర్ధన్నపేట ఏడిఏ జి.నర్సింగం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. డీలర్స్ అందరూ ఎరువుల స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్,ఈపాస్ మిషన్ తో పాటు రైతు వారి ఎరువుల అమ్మకపు రిజిస్టర్ ప్రతిరోజు తప్పకుండా అప్డేట్ చేసుకోవాలని,తనిఖీలలో ఇట్టి రికార్డ్స్ మధ్య తేడాలు గమనిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.రైతులు



ఎరువులు కొనుగోలు చేసినప్పుడు డీలర్ వద్ద బిల్లు తప్పకుండా తీసుకోవాలని,అవసరానికి మించి యూరియా,కాంప్లెక్స్ ఎరువులు వాడితే పంటలకు చీడపీడల బెడద ఎక్కువై దిగుబడును తగ్గిపోతాయని అన్నారు.వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు ఎరువులు వినియోగించి సత్ఫలితాలు పొందాలని సూచించారు.మండలానికి ఇప్పటికే 18000 బస్తాలకు పైగా యూరియా అందుబాటులో ఉందని,ఇకపై అవసరానికి సరిపడా సరఫరా నిరంతరాయంగా జరుగుతుందని రైతులు అనవసరమైన ఆందోళనకు పోయి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి స్టాక్ చేసుకోవద్దన్నారు. అనంతరం రైతులకు సంబంధి ంచిన సమగ్ర వివరాలతో కూడిన పంట ఆరోగ్య దీపిక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు, క్లస్టర్ ఏఈఓ సంపత్,రైతులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## -తుడుం దెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్,ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు



**కొత్తగూడ , ఆగస్టు 01 (మేజర్ న్యూస్ (సూర్య )**

ప్రపంచ దేశాలన్నీ నడుం కట్టి ఆదివాసి సంరక్షణకు కృషి చేయాలని ఆదివాసిలకు స్వయం నిర్ణాధికార హక్కు ఉండాలని స్వేచ్ఛగా జీవించాలని సంస్కృతి సంప్రదాయాలు హక్కులు చట్టాలు భాషలు కాపాడుకోవాలని గిరిజనేతరులు ఏజెన్సీలో అక్రమంగా అతిక్రమించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు ఆదివాసి అభివృద్ధి కోసం తను నివసించే ప్రాంతంలో ఉండే ప్రకృతి వనరులైన అడవులు నదులు ఖనిజాలు అటవి ఫలశియాన్ని వినియోగించుకునే హక్కులను రక్షించుకొనుటకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ సందర్భంగా సమావేశమైన ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్నటువంటి ప్రతి ఆదివాసి గ్రామ%శీ% లో దొర పటేళ్లు, యువతయువకులు,మహిళలు, ఉద్యోగులు, గ్రామస్తులు ప్రజా ప్రతి నిధులు పార్టీలకు అతీతంగా తమ గ్రామంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ జెండా ఎగరవేయాలని ఆదివాసీల హక్కులు, చట్టాలు,సాంస్కృతి సంప్రదాయాల కోసం పోరాడి అమరులైన ఆదివాసీ పోరాట యోధుళ్లను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రంలో భారీ ఎత్తున కొమ్ము కోయ,గుస్సాడి, దింసా ఆదివాసీ సంప్రదాయ నృత్యలతో ర్యాలీ అనంతరం జెండా ఆవిష్కరణ సభ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" కీ 20 కోట్లు కేటాయించలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ. 1982 సంవత్సరంలో ఆగస్టు 9న జెనీవాలో అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఆగస్టు 09న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరపాలని నిర్ణయించింది. ఆదివాసుల కోసం కూడాఒకరోజుఉండాలని ఐక్య రాజ్య సమితి ని కమిటీ కోరగా ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్య రాజ్య సమితి ఆమోదం తెలిపింది ఈ కమిటీ 1994 నుండి 2014 వరకు 10 సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఈ మధ్య కాలాన్ని ఆదివాసుల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించింది. ఐక్య రాజ్య సమితి అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70 దేశాలలో 5 వేల తెగలకు చెందిన 40 కోట్ల ఆదివాసి జనాభా ఉంది. 7వేల భాషలు మాట్లాడతారు. మనదేశంలో 750 ఆదివాసి తెగలు 92 శాతం వరకు అటవీ ప్రాంతాలలో నివసిస్తారు మన రాష్ట్రంలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న తెగలు కోయ,గోండ్, నాయక్ కోడ్,కొలం, పర్ధన్, చెంచు, అంద్, బిల్,తోటి మొదలగు ఆదిమ తెగలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు వ్యవసాయం, వేట, అటవీ ఉత్పత్తులు జిగురు,ఇప్పపువ్వు, ఇప్పగింజలు, ముష్టి గింజలు, చిల్లగింజలు,తునికి ఆకు, చింతపండు,తేనే,చిగురు, విస్తారాకులు, కలప మొదలగు అటవీ ఉత్పత్తులను పై ఆధారపడి జీవిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, భూమి, సంస్కృతిసంప్రదాయాలపై హక్కుల పరిరక్షణ వంటిఅంశాలుఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభ 1993 సంవత్సరంలో అన్ని దేశాల ఆదివాసిలను రక్షించాలని ఈ కమిటీ విశ్లేషించి 1994 నుంచి 2014 సంవత్సరం వరకు "ఆదివాసి ల అభివృద్ధి కాలంగా"నిర్ణయించింది. ఈ దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ న్ని జరుపుకొని సభలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఆదివాసుల హక్కుల గురించి అవగాహన కలిగిస్తారు. ఆదివాసులు అండగా నిలిచిన వారిని స్మరిచ్చుకుంటారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ధనసరి రాజేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింహా రావు, పూనేం సందీప్ దొర తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు, ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్ద బోయిన బిక్షం ఏ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు, పెనక ప్రభాకర్, ఏ టి ఏ జిల్లా ఉపాధ్యక్షులు, ఆదివాసీ సంఘాల,నాయకులు కంగాల నాగేశ్వర్ రావు, అలెం పయ్య,సిద్ద బోయిన లక్ష్మీ నారా యణ, పుల్సం మునేష్, ఇర్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహా గర్జనకు చలో హైదరాబాద్

## పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ

**ఆత్మకూరు ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య):**



ఆత్మకూరు మండల లోని పెంచికలపేట గ్రామంలో వికలాంగుల ,వితంతువుల ,ఒంటరి మహిళ, నేత , గీత , బీడీ కార్మికుల పెన్షన్ 6 వేల,4 వేలకు,4 వేలకు,4 వేలకు పెంచాలని , అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయ డానికై ఆగస్టు 7 తారీఖు న హను మకొండలో జరుగు సన్నాహాక సభకు విచ్చేస్తున్న మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఆదివారం వికలాంగుల చేయూత పెన్షన్దారులతో సమావేశం మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగింది. అనంతరం పెంచికలపేట గ్రామ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించామన్నారు. వికలాంగుల కమిటీ అధ్యక్షులు జిల్లపెల్లి శేఖరయ్యా, ప్రధాన కార్యదర్శి మందపల్లి సుధాకర్ , ఉపాధ్యక్షులు మంగ మల్లయ్య, కార్యదర్శి ముదిగిరి రూప, కోశాధికారి పూలం రాజగోపాల్ రెడ్డి, చేయూత పెన్షన్దారుల కమిటీ అధ్యక్షులు కొలగాని మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కుండే లక్ష్మి ,ఉపాధ్యక్షులు కందకట్ల సుదర్శన్, కార్యదర్శి ముదిగిరి ఐలమల్లు సహాయ కార్యదర్శి మంగ రజిత కోశాధికారి మందపల్లి ప్రమీల, వితంతువుల కమిటీ అధ్యక్షురాలు బిట్ల విజయ , ప్రధాన కార్యదర్శి మండల లక్ష్మి, ఉపా ధ్యక్షులు మండల కోమల , ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు సిలువేరు ప్రవీణ్ మాదిగ ,మండల నాయకులు అర్షం సుధాకర్ మాదిగ ,మందపల్లి భాస్కర్ మాదిగ ,మందపల్లి మధుకర్ మాదిగ, మందపల్లి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి ఐక్యతతో సంఘంలో ముందుకు సాగండి

టి .డబ్ల్యూ. జె. ఏ కు తోడ్పాటు అందిస్తా.
మహాసభ ను దిగ్విజయంగా జరుపుకోవాలి..
జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంది... మంత్రి సీతక్క.



**కొత్తగూడ, ఆగస్టు 1 (మేజర్ న్యూస్ (సూర్య)**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టి డబ్ల్యూ జె ఏ ) మానుకోట జిల్లా ద్వితీయ మహాసభ కరపత్రం ఆవిష్కరణ చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఐ టి డి ఏ పిఓ చిత్ర మీశ్రా. టి డబ్ల్యూ జే ఏ మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ ల ని విజయవంతం గా నిర్వహించుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, ఐటిడిఏ ఎటురునాగారం పిఓ చిత్ర మిశ్రా లు ఆశభావం వ్యక్తం చేశారు. గిరిజన జర్నలిస్టులు అంకిత భావం తో సమాజ శ్రేయస్సు కొరకు పని చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్ట్ లు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ గంగారం మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, టి డబ్ల్యూ జే ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూర్కా యాదగిరి, రాష్ట్ర నాయకులు,తాటి సుదర్శన్, బానోత్ నరసింహ,ఆహ్వాన కమిటీ కో కన్వీనర్ గుగులోత్ మహేందర్, ఐజేయు మండల అధ్యక్షుడు సల్మాన్ పాషా, వాసం వెంకటేష్, గట్టి సుధాకర్, మంకిడి ఉపేందర్ లు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**జనగామ టౌన్ ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య)**




జనగామ పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఐదు రోజులు దీక్షలు చేపడుతున్న బ్రిడ్జ్ సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ మండలం గానుగుపాడు చిటకోడూర్ మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యపై రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం అధికారులు స్పందించాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు సంఘీభావం తెలిపిన కోయాడ రవి పండుగ నరేష్ నల్ల వినోద్ మద్దెల కార్తీక్ బింగి నరసింహులు పాల్గొన్నారు

# భారాస నేతకు మాతృవియోగం

**డోర్నకల్ ఆగష్టు01:మేజర్ న్యూస్ (సూర్య)**

డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని భారాస నాయకులు గౌస్ తల్లి యాకుబీ మృతిచెందగా డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు ఆయన వెంట భిక్షంరెడ్డి, విద్యాసాగర్,యశోధర్ జైన్,చంటి,బోస్ వెంకన్న, జనార్ధన్,ప్రశాంత్,రహీం పాషా, తదితరులు పాల్గొన్నారు

# మళ్ళీ రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే

**అనర్హత ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు స్వాగతిస్తున్నాం**

**డోర్నకల్ నియోజకవర్గం మన్నెగూడెం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్**



**డోర్నకల్ ఆగష్టు01:మేజర్ న్యూస్ (సూర్య)**
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని భారత రాష్ట్ర సమితి తరుపున స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు.మన్నెగూడెం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ సుప్రీంతీర్పుతో కాంగ్రెస్ నాయకుల వెన్నులో ఒనుకు పుట్టిందని రానున్న మూడు నెలల కాలంలో10 నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికలకు మా పార్టీ సిద్ధం అవుతుందని ఈ దిశగా పని చేద్దామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.కోర్టు తీర్పుతో అంతిమంగా సత్యం ధర్మం గెలిచిందని గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో గిరిజనులకు స్వర్ణయుగం అని అనేక ఏళ్లుగా ఎదురుచూసిన తండాలను గ్రామపం చాయితీలుగా ఏర్పరచి 6% ఉన్న రిజర్వేషన్ 10% చేసుకున్నామని, రోడ్లు, గురుకులలు ఏర్పాటు చేసుకున్నామని తెలియచేశారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధిపై మరియు గిరిజన సమాజానికి స్థానిక ఎమ్మెల్యే మరియు గిరిజన శాఖమంత్రి 20 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నిస్తే,సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి ఆపి నియోజకవర్గ అభివృ ద్ధిపైదృష్టి పెట్టాలని,మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.డోర్నకల్ అనేది నా గడ్డ సత్యవతి రాథోడ్ అడ్డా నేను ఇక్కడే పుట్టాను,ఇక్కడే పెరిగాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే పెళ్లి చేసుకున్నాను, ఇక్కడే ఎమ్మెల్యే అయ్యాను, నా భర్త చనిపోతే కూడా ఆ యొక్క కార్యక్రమం ఈ గడ్డమీదనే పూర్తి చేసుకున్నాను,మంత్రిగా ఇక్కడ నుండే పరిపాలన సాగించాను, జిల్లాలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టానని అలాంటి నాకు డోర్నకల్ రావడానికి ఎవరి దయాదాక్షిణ్యాలు పర్మిషన్ కానీ అవసరం లేదని తెలియచేస్తూ ఎమ్మెల్యే మాటలను ఖండిస్తున్నాని తెలిపారు.మీరు ఎమ్మెల్యేగా డోర్నకల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి గిరిజనాభివృద్ధి కి మీరేం చేశారు? మీకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని డోర్నకల్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని,మీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ మరియు భద్రాచలం ఎమ్మెల్యే ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని చెప్పేసి కేంద్రానికి విన్నవించారు, అది మీ పార్టీ నిర్ణయమా లేక భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు గారి నిర్ణయమా? ముందు అది చెప్పాలి,మీ పార్టీ లో డబుల్ స్టాండ్ పనిచేస్తుంది, రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టి ప్రశ్నించాలని హితవు పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాం రెడ్డి,మన్యు ప్యాట్నీ,బొడ శ్రీను, తేలూరి శ్రీను, వీరస్వామి, ముత్తయ్య, రుద్ర శీను, ఆకులూరి వెంకన్న, కొత్త వీరబాబు, లక్ష్మీనారాయణ, తదితరులు

# ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం




## ఆగస్టు1నుండి 9 వరకు జిల్లాలోని గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు,ప్రదర్శనలు.... సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ

**మహబూబాబాద్ ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య)**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9 వరకు జిల్లాలోని గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరపాలని కోరుతూ శు క్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆఫీసు లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9 న ఆదివాసీ దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిందన్నారు,పేరుకు మాత్రం ఆదివాసీ దినోత్సవం జరుపాలని,ఆదివాసీలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల సాంప్రదాయాలు, సంస్కృతులు వేరుగా ఉంటా యన్నారు. వేల సంవత్సరాలుగా అడవులలో భయంకరమైన క్రూర మృగాల మధ్యన జీవనం సాగిస్తు కొండలలో,కోనలలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, ప్రధా నంగా ఏజెన్సీ ప్రాంతంలో 46 రకాలకు పైగా ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదను బడా వ్యాపారాస్తులకు,కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్రలు చేస్తున్నాయని,అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న విప్లవకారుల ను నక్సలైట్ల పేరుతో భూటకపు ఎన్ కౌంటర్ లో పాలక వర్గాలు కాల్చి చంపుతున్నారని అన్నారు.
అందుకే ఆదివాసీల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,ఆదివాసీల హక్కుల రక్షణకై ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని,అందులో భాగంగానే ఆగస్టు1నుండి9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె .మదార్,ఐఎఫ్టియు జిల్లా నాయకులు కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి.సట్ల యాకయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు బాలు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి**



**భీమదేవరపల్లి, ఆగస్టు 01(మేజర్ న్యూస్ సూర్య):**
తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియూ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. శు క్రవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి మహాసభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.. ఆగస్టు 3న హనుమకొండలోని ఎన్జీవోస్ భవనంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా రెండవ మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రెండవ పిఆర్సి పరిధిలోకి వేతనాలను తీసుకురావాలని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ సారయ్య, రాజేష్, సిహెచ్ రాజయ్య, రుద్రయ్య, మహిపాల్, మొగిలి, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పాలసీలో గౌడన్నలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి..!

- -బెల్టు షాపుల కారణంగా దెబ్బ తింటున్న గీతవృత్తి
- -టెండర్ రుసుం రూ.50 వేలకు కుదించాలి
- -మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్

**పాలకుర్తి ఆగస్ట్ 01 మేజర్ న్యూస్ (సూర్య)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న మద్యం పాలసీలో గౌడ కులస్తులకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని మోకు దెబ్బ రాష్ట్ర



అధికార ప్రతినిధి కమ్మగాని వెంక టేశ్వర్లు గౌడ్ ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశా రు.శు క్రవారం వెం కటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గీత కార్మికుల అభ్యు న్నతికి 15 శాతం రిజర్వేషన్ అమలు చేసిందని,టెండర్ డ్రాలో ఉన్న రుసుమును రూ. 50 వేలకు కుదించి గౌడ కుల స్తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాటి వృత్తులను నమ్ముకుని బ్రతుకుతున్న గీత కార్మికులకు బెల్ట్ షాపుల కారణంగా కుటుంబ పోషణ భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు.50 శాతం రిజర్వేషన్ తో పాటు ప్రతి వైన్ షాపులో నౌకరీ నమోనా ప్రకారం గౌడ కులస్తులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు.

# దేశ్ ముఖ్ భూస్వాములను తరిమిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

## సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు




**పాలకుర్తి ఆగస్ట్ 01 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాటి భూస్వాములను నిజాం రజాకారులను తరిమిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తాలో కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారు అన్నారు, విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం, దొడ్డి కొమురయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి గారి కార్యాచరణ ముమ్మురమైందని వారన్నారు. బాంచన్ దొర కాల్మొక్త బక్కచిక్కిన పేదలతో బంధువులు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని వారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్యం చేస్తుందన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలివ్వాలన్నారు. నేటితరానికి కృష్ణమూర్తి జీవితం ఆదర్శమని. వారు నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏసుగతల రాజు, సారయ్య అబ్బాస్, సమ్మయ్య, సందీప్, వెంకటమ్మ, అమరేశ్వరి, వెంకన్న, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బానోత్ జేత్రామ్ కు విప్లవ జోహార్లు

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 1.** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చొక్లా తండ పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ బానోత్ జేత్రామ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యానికి గురై గురువారం రాత్రి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు. కామ్రేడ్ జేత్రామ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం కామ్రేడ్ బానోతు జేత్రామ్ మృతదేహంపై పార్టీ అరుణపతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ జేత్రామ్ తండ్రి చంద్య కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ తన తుది శ్వాస వరకు కూడా పార్టీలోనే కొనసాగాడని చంద్యా మరణాంతరం వారసత్వంగా తన చిన్న కుమారుడైన వెంకట్రాం పార్టీ సభ్యునిగా చేరి తన తుది శ్వాస వరకు పార్టీ సభ్యునిగా శాఖ కార్యదర్శిగా అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడు. తమ్ముడి వారసత్వంగా కామ్రేడ్ జేత్రామ్ కూడా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో సభ్యునిగా చేరి తన శక్తి మేరకు పార్టీలో పని చేస్తూ మండల,జిల్లా,రాష్ట్ర,ఢిల్లీలో నిర్వహించిన రైతాంగ పోరాటాల్లో అనేక ప్రజా పోరాటాలలో పాల్గొంటూ నిజాయితీగా పనిచేశాడు. నిరక్షరాసుడైన పార్టీలోఎన్ని ఒడిదు దుకులు వచ్చినా తను నమ్ముకున్న రాజకీయాల కోసమే నిలబడ్డ వ్యక్తి జేత్రామ్ అని నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ జేత్రామ్ మరణం వారి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ జేత్రామ్ కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం. ఈ సంతాప కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తోకల వెంకన్న,రామచంద్ర మురళి, తేజావత్ రామచంద్రు,బానోత్ బాలాజీ, తేజావత్ భిక్కు, లాకవత్ బద్రు. సర్పం. రాముడు సపవట్ భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# సూపర్వైజర్ సుధా వల్ల ఆత్మహత్య శరణ్యం

## - అంగన్వాడి ఆయాల వినతి



**దంతాలపల్లి ఆగస్టు 01( సూర్య న్యూస్):** మండల సూపర్వైజర్ సుధా అంగన్వాడి సిబ్బందిపై చేస్తున్న ఆగడాలపై ఎంక్వయిరీ అధికారిగా వచ్చిన సిడిపిఓ ఎల్లమ్మకు వినతి పత్రం అందజేసిన అంగన్వాడి ఆయాలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికంగా టార్చర్ పెడుతూ సూపర్వైజర్ సుధా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని దళితులను కించపరుస్తూ అవమానపరుస్తూ పలు రకాలుగా ఇబ్బందులు పెడుతూ మానసిక శోభతో గురి చేస్తున్న ఆమెపై తగిన చర్యలు తీసుకొని ఆమెని ఇక్కడి నుండి తొలగించాలని సిడిపిఓకు వినతి పత్రం అందజేశారు ఈ విధంగా వారు మాట్లాడుతూ ఆమె ఉంటే ఆత్మహత్యలు శరణమని అన్నారు కలెక్టర్,డబ్ల్యు ఓ, సిడిపిఓలు ఉన్నత అధికారులు, జాప్యం చేయకుండా ఆమె తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు ఆయాలను చిన్న చూపు చూస్తూ అవమానపరుస్తూ ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తున్న సూపర్వైజర్ చేసే అగ్రెతెలవలను ఆత్మహత్యలే శరణ్యమని సిడిపిఓ ముందు విలపించిన ఆయాలు పంతం వెంకటలక్ష్మి, పద్మ అరుణ,పూలమ్మ, శిల్ప తదితరులు పాల్గొన్నారు

# నేడు బయ్యారం మండలానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రాక.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 1.**

-మండల రైతులు సమావేశానికి హాజరు కాగలరు.

-మండల తాహశీల్దార్ నాగరాజు.



మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై,ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు సలహాల సూచనల కొరకు రాష్ట్ర రైతు సంఘం కమిషన్ నాయకులు శనివారం బయ్యారం మండలానికి వస్తున్నట్లు మండల తాహశీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ అధికారి రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు ఉన్న భూమి సంబంధించిన సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ ధరణి కమిటీ సభ్యుడు వ్యవసాయ చట్టాల నిపుణులు,న్యాయవాది ఎమ్.సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మండలంలోని బయ్యారం రైతు వేదికలో శనివారం సాయంత్రం 4 గంటలకు రైతులతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని తాహశీల్దార్ కోరారు.

# బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 1.**

### -పెద్దినేని వెంకటేశ్వరరావు



భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఆయన తెలివితేటలు, ధైర్యం స్వరాజ్యం అనే ఆలోచన ప్రజలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఆయన తెలివితేటలు,ధైర్యం,న్యాయ భావం,స్వయం పాలన అనే ఆలోచన ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. తిలక్ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు, దానిని నేను సాధించి తీరుతాను అనే నినాదాన్ని ఎలా ఇచ్చారో పెద్దినేని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## నూతన ఏపిఎం బాధ్యతల స్వీకరణ



**భీమదేవరపల్లి, ఆగస్టు 01(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల మహిళా సమాఖ్య ఏపిఎం (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్)గా వీర్ల వేణు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భరతమాత మండల సమాఖ్య సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, సిబ్బంది నూతన ఏపిఎం కు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపిఎం మాట్లాడుతూ.. సాధారణ బదిలీల్లో భాగంగా వర్ధన్నపేట్ నుంచి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని, సంఘాలలో నగదు రికవరీ పై దృష్టి సారిస్తారని చెప్పారు. కాగా ఇక్కడ పనిచేసిన దేవానంద్ ధర్మసాగర్ మండలానికి బదిలీ అయ్యారు.

## ఎస్సారెస్పీ కాలువలు ఇలా... సాగునీరు పారేదెట్ల

**నడికూడ ఆగస్టు1 మేజర్ న్యూస్ సూర్య**

**పట్టించుకోని పాలకులు అధికారులు**

**కానరాని వర్షాల తో ఎండిపోతున్న వరి నాటు వేసే భూములు**



నడి కూడ మండలానికి సాగునీటి జీవనాధారమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో చెట్లు పొదలతో కాలువలు నిండిపోయాయి. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలతో వరి నాట్లు జోరు అందుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఒకవైపు వర్షాలు లేకపోవడం చెరువులు కుంటల్లో సాగుకు అవసరమైన నీరు లేకపోవడంతో వ్యవసాయ బావుల్లో నీరు లభించక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. నడికుడ మండలానికి సాగునీరు అందించేందుకు డిపిఎం 31 పంట కాలువల ద్వారా సాగునీరు గతంలో లభించేది. ఇంజనీరింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులు కాలువల మరమ్మతుకు నిధులు మంజూరు చేసినప్పటికీ శాశ్వత పనులు కాకుండా జెసిబిల ద్వారా తాత్కాలికంగా చెట్టును తొలగిస్తూ గతంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వినవస్తున్నాయి. పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువలను మరమ్మతు చేయకపోవడంతో గడ్డి చెట్లు చెదారంతో నిండిపోయాయి. గతంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేవారు. గత కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయానికి ఉపయోగపడే పంట కాలువలు మరమ్మతులు చేయకపోవడంతో కిందిస్థాయి వరకు సాగునీరు లభించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఆశించిన స్థాయి వర్షాలు కురవకపోవడం గతంలో మాదిరిగా ఎస్సారెస్పీ కాల్వ నీరు కింది రైతుల వరకు అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎస్సారెస్పీ కాలువల మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని రైతులు కోరుతున్నారు



## నిరుపేదలకు అండగా నిలిచిన పోరాట యోధుడు కాచం

**కాచం కృష్ణమూర్తి పోరాటం స్ఫూర్తిదాయకం**

**కామ్రేడ్ 'రాగన్న' 19వ వర్ధంతి సందర్భంగా నివాళులు**

**వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్**



**దేవరుప్పుల ఆగస్టు 01 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు వ్యవసాయ కార్మిక సంఘ నేత కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో ప్రజలు భూ పోరాటానికి సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతిని పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలో ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి స్మరించుకున్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఇంటి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాచం కృష్ణమూర్తి దోపిడి పీడన అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పేదల కోసం కూలీల కోసం రైతుల కోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం రాచరిక పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని కొనియాడారు. ఉమ్మడి జిల్లాలో అంతర్భాగంగా ఉన్నటువంటి జనగామ తాలూకా కార్యచరణ ఆయన అంకితభావానికి నిలువెత్తు దర్శనమని అన్నారు. కాచం కృష్ణమూర్తి బాల్యం నుంచి పోరు బాటను ఎంచుకుని ఆయన ఎన్నడు వెనుదిరిగి తిరిగి చూడలేదని అన్నారు. పేదల పట్ల భూస్వాములు సాగిస్తున్న దౌర్జన్యాలపై తిరగబడేలా చేసింది అప్పటి నుంచి అమరుడయ్యే వరకు నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడని గొప్ప వ్యక్తి అని అన్నారు. జమీందారు దొరలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్య పరచడం అడవుల్లో దళాలు నడపడం భూ పోరాటం నిర్వహించడంలో సంఘాన్ని విస్తరింపచేయడంలో మిలిటరీ క్యాంప్లపై దాడి చేసి ఆయుధాల సేకరణ ఆయన రోజువారి కార్యక్రమంలో భాగమతి అన్నారు. అజ్ఞాతంలో రాగన్నగా పిలవ బడినారు ఆయన ఒక పోరాట దిక్సూచిగా పేరుపొందిన నాయకుడు విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధునిగా ఉన్న కాచం కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం నేటి యువతరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యావుల బిక్షపతి కాసర్ల యాదవరెడ్డి మాధవరెడ్డి యాదిరెడ్డి అయోధ్య హుస్సేన్ నర్సిరెడ్డి అంజయ్య గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్
- కమలాపూర్ మండలంలోని ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన
- రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా





**కమలాపూర్ 01 మేజర్ న్యూస్ సూర్య :-** వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో గుండె బాబుతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పలు రికార్డు లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముగిసేంతవరకు ప్రతి మంగళవారం, శుక్రవారం రోజు లలో ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. డ్రై డే రోజులలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పాత కూలర్లు, కొబ్బరి బోండాలు వంటి వాటిలో నీరు ఉంటే పారబోసి దోమలు రాకుండా చూసుకునే బాధ్యత ఇంటి కుటుంబ సభ్యుల పై ఉంటుందని వారికి గ్రామ స్థాయిలో ఉండే ఆశా కార్యకర్తలు అవగాహన కల్పిం చాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం ఉప్పల్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండె బాబు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భీమారం పాఠశాలలో విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

హాసన్పర్తి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య).



హసన్పర్తి మండలం భీమారం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ శుక్రవారం హైదరాబాదుకు చెందిన మార్క సురేష్, మార్క నవత పాఠశాలలోని విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ చేశారు. హైదరాబాదుకు చెందిన మార్క సురేష్ సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తూ, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంజనీరుగా ఎదిగానని, విద్యార్థులందరూ చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల అవసరాలను తీర్చడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు వారి ఇతర సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ బైరాన్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి రెండు పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీదేవి,శ్రీధర్,సరోజ, సల్మా సుల్తానా, మస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.**

**కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్ సాధిస్తాం.**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హాసన్పర్తి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య).

ఈనెల 7న గోవాలో నిర్వహిస్తున్న జాతీయ ఓబీసీ మహాసభల వాల్ పోస్టర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణిలు హన్మకొండ జేఎన్ఎస్ శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో భాగంగా ఎలక్షన్ల ముందు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసి గవర్నర్ ద్వారా ఆ బిల్లును రాష్ట్రపతికి పంపించగా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించి ఆ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తించేలా కృషి చేయాల్సింది పోయి, బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా వెన్నుపోటు పొడవడం దారుణమన్నారు. బీసీలు చేసే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. కేంద్రం మెడలు వంచైనా 42% రిజర్వేషన్లను సాధించే వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది అని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమ గాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ సంఘం జిల్లా నాయకులు వేముల మహేందర్, పంజల మధు, తంగళ్లపెల్లి అరుణ, మానస, తదితరులు పాల్గొన్నారు.



### ఈ నెల7న వికలాంగుల చేయూత

# పెన్షన్ దారుల జిల్లా మహాసభ"

**ఆగస్టు 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి రాకను విజయవంతం చేయండి"జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ**



హాసన్పర్తి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య).

ఈనెల 7న హసన్పర్తి మండలం చింతగట్టులో గల ఎం.టి.ఆర్ గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్లను పెంచాలని డిమాండ్తో జరుగుతున్న జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ తెలిపారు. ఈరోజు ఎం.టి.ఆర్ గార్డెన్ లో హసన్పర్తి మండల పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల, చేనేత,బీడీ,గీత కార్మికుల పెన్షన్లు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని సోమన్న మాదిగ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ పెన్షన్లు తీసుకునే వారికి వికలాంగులు అయితే 4000 పెన్షన్ ఉంటే 6000 చేస్తానని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత,బీడీ,గీత కార్మికులకు 2000 ఉన్న పింఛన్లు 4000 చేస్తామని నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే మేము అధికారంలోకి వచ్చిన నెల నుండి పెన్షన్లు పెంచి ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఒక్క రూపాయి పెన్షన్ పెంచకపోగా నాలుగు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడని మరియు పెన్షన్ దారులను నమ్మించి మోసం చేశాడని అన్నారు. పెన్షన్లు పెంచి ఇచ్చే వరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. దానిలో భాగంగానే ఈనెల 13న చలో హైదరాబాద్ లక్షలాది మందితో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఉంటుందని. దాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 7న హసన్పర్తి మండలంలోని చింతగట్టులో గల ఎం.టి.ఆర్ గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి పెన్షన్ దారులతో మాట్లాడతారని.. హనుమకొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగావికలా ంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు , చేనేత, బీడీ, గీత కార్మికులు పెన్షన్ దారులు, మరియు కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులు అందరూ హసన్పర్తి చింతగట్టు ఎం.టి.ఆర్ గార్డెన్లో జరుగు జిల్లా మహాసభకు విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, వి. హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు సింగారపు స్వామి మాదిగ , మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, హసనపర్తి మండల ఇంచార్జ్, మహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ, హసన్పర్తి మండల కో ఇంచార్జ్ , మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ , విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు కొలిపాక ప్రభాకర్ మాదిగ, రేణుకుంట్ల దుర్గ ప్రసాద్ మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎం జె ఎఫ్) మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ ,కుక్కముడి మొగిలి, నద్దునూరి ఆనందం మాదిగ నమిండ్ల సూర్యం మాదిగ, బోడ సాంబయ్య మాదిగ, నందిపాక యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 1 నుండి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు..

**డాక్టర్ బి రవి రాథోడ్**

మహబూబాబాద్, ఆగష్ట్.01 మేజర్ న్యూస్ సూర్య

ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు జరపనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తల్లి,బిడ్డలకు పలు సూచనలు చేశారు. కాన్పు అయిన మొదలు కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రామ్ అంటారని ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని, వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని,ముర్రుపాలు బిడ్డకు సంజీవని



వంటివని, అమృతంతో సమానమని తెలిపారు. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని. అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని, కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు. నెలల దాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన, పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే' శక్తి ఎక్కువగా వుంటుందన్నారు. తల్లి పాలు తేలికగా అరుగుతాయని, ఇవి శుభ్రంగా ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయని,తల్లిపాలు పిల్లని శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయనారు. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయని, బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలన్నారు. 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే,ఆహారం వద్దు. 7 నుండి 8 నెలలు తల్లిపాలు,3 సార్లు పై ఆహారం,9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లుపై ఆహారం. బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలన్నారు. దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయని,కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముగ్ధపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషకవిలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి. తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి. పంచదార నీళ్ళు,తేనె, ఆవుపాలు, మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దన్నారు. బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుందని, దీని వల్ల తల్లి,బిడ్డకు చక్కని అమబంధం ఏర్పడుతుందని, బిడ్డకు వెచ్చదనం లభిస్తుందన్నారు. బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలని,బిడ్డ క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలన్నారు. బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలని,ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుందన్నారు. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుందనారు. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుందనీ ,ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**-కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**




**హన్మకొండ, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య,**

హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహాశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథ నాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహాశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్ముక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు. ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహాశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత

**-తహాశీల్దార్ నాగరాజు.**



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 1.**

బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల రెవెన్యూ అధికారి నాగరాజు మాట్లాడుతూ బయ్యారం మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో బాల్య వివాహాలు జరగకుండా అన్ని శాఖల అధికారులు,ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,బాలల పట్ల వివక్ష చూపకూడదని తెలియజేశారు. ప్రతి గ్రామంలో స్కూల్ వదిలివేయబడ్డ పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని,అలాగే మండలంలోని ఇటుక బట్టి లో బాల కార్మికులు పనిచేయకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అబార్షన్లు జరగకుండా,అక్రమ దత్తత జరగకుండా అవగాహన కల్పించాలని, బాలల హక్కులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ బాలల హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బయ్యారం మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలం గా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి బయ్యారం మండల అధికారులు,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దేవేంద్ర చారి,ఎంపిఓ చంద్ర మోహన్ బయ్యారం పీహెచ్సి డాక్టర్ విజయ్ కుమార్,బాలల సంరక్షణ అధికారి బొలగాని నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి,సుభద్ర,పుష్పవతి, చైల్డ్ కోఆర్డినేటర్ వెంకటేష్, కౌన్సిలర్ రమేష్ ,సాయి,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డి.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, బాలికలు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన చిన్నమడూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## అంజలి, శ్రీ శార్వరిని అభినందించిన ఉపాధ్యాయ బృందం



**దేవరుప్పుల ఆగస్టు 01 మేజర్ న్యూస్ (సూర్య):**

నివాసం యోగ్యమైన భూ వనరుల పరిరక్షణ అనే అంశంపై లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ తెలుగు ఆంగ్లంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో దేవరుప్పుల మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ చిన్నమడూర్ పాఠశాల నుండి విద్యార్థినులు ఎంపికయ్యారు. తెలుగు వ్యాసరచనలో బి. అంజలి, ఆంగ్ల వ్యాసరచనలో శ్రీ శార్వరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి, హన్మకొండ ఫాతిమా నగర్ లోని బాల వికాసలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని సర్టిఫికెట్లు పొందారు. తమ ప్రతిభతో సాధనతో జిల్లాలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థినులను అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులను విద్యార్థినులను ఈ పోటీకి సంసిద్ధం చేసిన తరగతి ఉపాధ్యాయురాలు ఐ. అరుణోదయ కుమారిని విద్యార్థినులను రాష్ట్ర సదస్సుకు తీసుకొని వెళ్ళిన ఉపాధ్యాయురాలు ఆర్. సుమతిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. మానవ జీవన మనుగడకు ఆధారమైన భూమిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ విషయాలపై భావిపౌరులైన విద్యార్థులకు ముఖ్యమైనది అవసరమైనదని ప్రధానోపాధ్యాయులు జి. కళావతి అన్నారు.

# అంగన్వాడి సూపర్వైజర్ సుధపై బదిలీ వేటు

- ఆమెపై గతంలో ఇప్పుడు, వచ్చిన ఫిర్యాదుల మేరకు
- మరిపెడ ఐసిడిఎస్,సిడిపిఓ ఎల్లమ్మ
- ఐసిడిఎస్ అధికారుల పనితీరును అభినందించిన ప్రజా నాయకులు

**దంతాలపల్లి, ఆగస్టు 01( సూర్య న్యూస్)**

మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గా గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కందల సుధ పై గతంలో అంగన్వాడి సిబ్బందిని ఇబ్బంది పెడుతుందని వచ్చిన వార్త కథనాలు మరియు ఫిర్యాదులు ఆధారంగా చేసుకుని జిల్లా ఉన్నతాధికారి శిరీష ఆదేశాల మేరకు, మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ సుధను మరిపెడ మండలం తాళ్ల ఊకళ్ళకు బదిలీ చేసినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు గత సిడిపిఓ కూడా ఇచ్చినట్లు తెలియజేశారు, ఇప్పుడు కూడా అంగన్వాడి సిబ్బందిని మానసిక గురిచేస్తుందని సిబ్బంది ఇబ్బంది పెడుతుందని పేపర్లో కూడా కథనాలు వచ్చాయని అది తెలిసిన వెంటనే త్వరగ సంబంధించిన జిల్లా అధికారులు చెప్పినాదేశాల మేరకు దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల ఫంక్షన్ హాల్ లోఎంక్వయిరీ నిర్వహించి, ఆమె అంగన్వాడి ఆయాలను టీచర్లను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందని ఆమె వల్ల ఆత్మహత్యల్లే అరణ్యమని వాళ్ళు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెను ఉన్నతాధికారుల రిపోర్టు అందించి తెలియజేశారు ఆమెను మరిపెడ మండలం తాళ్ల ఊకల్లుకు బదిలీ చేస్తున్నట్లుగా తెలియజేశారు, సిబ్బందితో మంచితత్వంతో మంచి మనస్తత్వంతో పని చేయించుకోవాలి కానీ మానసిక శోభకు గురిచేసి పని చేయించుకోవద్దని అలాంటి వారి పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎవరు ఇలా వివరించిన తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మిగతా సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు



# ఎమ్మార్పీఎస్ కేసముద్రం టౌన్ నూతన కమిటీ ఎన్నిక...

**కేసముద్రం, ఆగస్టు 1:**



ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం ఎమ్మార్పీఎస్ కేసముద్రం టౌన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పాల్గొనగా ఎమ్మార్పీఎస్ కేసముద్రం టౌన్ నూతన అధ్యక్షులుగా జెల్లంపెల్లి శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జన్ను చంటి మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండె రామచంద్రు, జల్లంపెల్లి చోటు, జల్లంపల్లి శ్రీనివాస్, కొంగర పెద్ద శ్రీనివాస్, గుండె యాకన్న,ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గుండె హరీష్, జలంపల్లి సురేష్, జల్లంపల్లి చింటు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన కంటిపూడి అరుణ్ ,బిర్రు యుగేందర్ జన్ను కృష్ణ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సెరికల్చర్ జిల్లా అధికారిగా పదవీ విరమణ పొందిన రషీద్



**భీమదేవరపల్లి, ఆగస్టు 01 (మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రషీద్ జిల్లా సెరికల్చర్ అధికారిగా శుక్రవారం పదవి విరమణ పొందారు. 1985లో ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ లో దినసరి కూలిగా సెరికల్చర్ డిపార్ట్మెంట్ లో చేరి, ఆపరేటర్ గా, ఫార్మ్ ఫోర్ మెన్ గా, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్, సెరికల్చర్ ఆఫీసర్ గా అంచెలంచెలుగా ఎదిగి 42 సంవత్సరాల పాటు వృత్తిపట్ల నిబద్ధతతో సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తోటి సహ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారిని విజయలక్ష్మి, జిల్లా సెరికల్చర్ అధికారి పల్లె కమలాకర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు చింతల రోహిత్, వడ్లకొండ ఐలయ్య, రవళి మంజువాణి, సత్యనారాయణ రెడ్డి, ఉప్పు రమేష్, బండ ఎల్లయ్య, శుయభాఖాన్, మజూర్ హుస్సేన్, స్టాలిన్ బిగ్, హసీనా బేగం, శుక్రా అబ్దుల్లా, బాబు జానీ, మురళీధర్, జక్కని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగులో జిల్లా ఉత్తమ రైతు అవార్డు పొందిన మందుల యాకుబ్.

**నర్సింహులపేట ఆగస్టు01 సూర్యా మేజర్ న్యూస్.**



ఉద్యాన పంటల సాగులో జిల్లా ఉత్తమ రైతు అవార్డు పొందిన మందుల యాకూబ్. శుక్రవారం మండలంలోని జయపురం గ్రామానికి చెందిన మందులయాకుబ్ తనకున్న కొద్దిపాటి భూములోనే ఉద్యాన శాఖ ఆదేశాల మేరకు నాణ్యమైన కూరగాయల సాగులో మెలుకువలు తెలుసుకొని అత్యధిక దిగుబడి సాధించినందుకు కెవికె మల్యాలలో కృషి విజ్ఞాన కేంద్రం మరియు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మందుల యాకూబ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల, ఉద్యాన శాఖ అధికారి జినుగు మరియన్న, డాక్టర్ కే నాగరాజు, సైంటిస్ట్ క్రాంతి, సుహాసిని, పరమేష్, అశోక్ కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు తోటి రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తక్షణమే తమ సెల్ ఫోన్లు డిపాజిట్ చేయాలి..

**ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్..**
**కల్వల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్...**



**కేసముద్రం,ఆగస్టు 1:**
ఉపాధ్యాయులు తక్షణమే తమ సెల్ ఫోన్లను డిపాజిట్ చేయాలని మహబూబాబాద్ జిల్లా ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్ ను ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంఓ తరగతి గదులలోకి వెళ్లి క్షుణ్ణంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి, చదవడం రాయడం లో వెనుకబడిన విద్యార్థుల కు చక్కటి సూచనలు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుండి ఉపాధ్యాయులకు ముఖ హాజరు ఉంది కాబట్టి అధ్యాపకులు సకాలంలో పాఠశాలకు చేరుకోవాలని, పాఠశాల సమయంలో ఫోన్లు వాడకూడదని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ చాలా ముఖ్యమని, పాఠశాలలో అడ్మిషన్లు చాలా తక్కువగా ఉన్నాయని, అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులకు ఏఎంఓ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

**నెల్లికుదురు ఆగస్టు1 మేజర్ న్యూస్(సూర్య)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల పంపిణీకార్యక్రమాలకు ప్రజల నుండి ఆదరణలభిస్తోందని పంచాయతీ కార్యదర్శి సమర్జిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారామపురంగ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలోరేషన్ కార్డు లబ్ధిదా రులకుకార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ కార్డులేని వారుగతంలోని అనేక ఇబ్బందులు ఎదుర్కొస్తున్నారనికాంగ్రెస్ ప్రభుత్వంలోఆ ఇబ్బందులకు తావులేకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోరేషన్ డీలర్ బోడ్గం బిక్షంరెడ్డి,నాయకులుశ్రీనివాస్ రెడ్డి,వేల్పుల మహేష్, జక్కుల మహేష్,రాపాక ఐలయ్య, తాడూరు వెంకటేశ్వర్లు, ధరావత్ సాయిరాం, కారోబార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ



**దేవరుప్పుల ఆగస్టు 01 మేజర్ న్యూ (సూర్య):**
దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏఎన్ఎం వసంత పంచాయతీ కార్యదర్శి మధుకర్ అన్నారు. శుక్రవారం దేవరుప్పుల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో అక్కడక్కడ గుంతల్లో నీరు నిలిచిన ప్రాంతాలు, మురుగు నీటి గుంతల్లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని దీనిని నియంత్రించేందుకు దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని ఏఎన్ఎం వసంత, పంచాయతీ కార్యదర్శి మధుకర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వానలతో దోమలు వృద్ధి చెందాయన్నారు. వాటి నివారణకు ఆయిల్ బాల్స్ వేయడంతో లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయన్నారు. ఫలితంగా దోమలు వృద్ధి చెందవు ఆయిల్ బాల్స్ నుంచి నూనె బయటకు వచ్చి నీటి ఉపరితలంపై ఒక వలయంగా ఏర్పడుతుందని తద్వారా దోమలు ఉపరితలంపైకి రాలేవనీ లోపలి బాగంలో ఉన్న దోమలు పెట్టిన గుడ్లు, లార్వాకు ఆక్సిజన్ అందక అవి నశించిపోతాయనీ దోమల నివారణకు ఇవి బాగా పనిచేస్తాయన్నారు. తక్కువ ఖర్చుతో వీటిని తయారు చేయవచ్చని దోమల వృద్ధిని నివారించడం ద్వారా డెంగీ, టైఫాయిడ్, మలేరియా, ఫైలేరియా, తదితర జ్వరాల నుంచి ప్రజలను కాపాడవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో కారోబార్ వెంకన్న ఆశ వర్కర్ లక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారి గుండెకు భరోసా ఇచ్చిన మంత్రి సీతక్క..

**కొత్తగూడ ఆగస్టు01 (మేజర్ న్యూస్ (సూర్య)**



కొత్తగూడ మండలంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి ,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క పర్యటన సందర్భంగా గంగారం మండలం బర్ల మల్లయ్య గుంపు గ్రామానికి చెందిన ఈక అభి వయస్సు (5) సంవత్సరాలు తండ్రి రవీందర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న బాబుకు( ఆర్ బి ఎస్ కె) రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం,కొత్తగూడ, గంగారం టీం వైద్య బృందం బాబుకు ఆయాసంఎక్కువ ఉండడం గుర్తించి వైద్య పరీక్షల నిమిత్తం ఎం జి ఎం డి ఈఐ సి వరంగల్ కు రెఫెర్ చేయడం జరిగింది. అక్కడి వైద్యుల సలహా మేరకు కె ఎం సి డాక్టర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి 2%D ECHO% పరీక్ష చేసి బాబు కు గుండెలో చిన్న రంధ్రం ఉంది. హైదరాబాద్, నిమ్స్ కు రెఫెర్ చేశారు. అక్కడ బాబుకు గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కదృష్టి కి తీసుకువెళ్ళితే మంత్రి స్పందించి హైదరాబాద్ నిమ్స్ కు రెఫెర్ చేస్తా అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో డా. నిసరుద్దీన్ ,బి. సంజీవ్ నాయక్ , రంజిత్,రజిత పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి




## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ

**దేవరుప్పుల ఆగస్ట్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక విద్యార్థి అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితరు వ్యాధులు బారిన పడకుండా దోమతెరలు వినియోగించుకోవాలన్నా ఎవరికైనా జ్వరం, ఇతర వ్యాధులు వస్తే వెంటనే స్థానిక పిహెచ్‌సికి రావాలని సూచించారు. కళాశాల విద్యార్థులందరికీ హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భాస్కర్ అధ్యాపకులు అరుణాకర్ రవీందర్ శ్రీనివాస్ ఉదయ్ మహేష్ నరేష్ వెంకన్న భవాని రాధిక చైతన్య హారిత అనురాధ హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ సూపర్వైజర్ సంపూర్ణ ఏఎన్ఎం వసంత ఆశ వర్కర్ అనిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



**ఎనమాముల ఆగస్టు 1 మేజర్ న్యూస్ సూర్య:** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్ 3వ డివిజన్ పైడిపెల్లి లో ఇటీవల కాలంలో మరణించిన జన్ను సదయ్య, జన్ను వజ్రమ్మ, జన్ను కరుణ, వడ్డె మానుకోట నర్సయ్య కుటుంబాలను కలసి పరామర్శించారు. ప్రతి ఒక్క కుటుంబానికి యాబై కేజీ ల బియ్యము అందించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రల ప్రసాద్, శ్రీపతి మోహన్ జన్ను యుగేందర్, జన్ను సురేందర్, గొల్లపెల్లి రాము.జన్ను బాబు, జన్ను శివ, జన్ను బిక్షపతి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాలనీ ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన దాత కృష్ణ చైతన్య

## హర్షం వ్యక్తం చేస్తూ చైతన్య కి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ మహిళలు, గ్రామ ప్రజలు.



**నర్సంపేట ఆగస్టు 1 మేజర్ (న్యూస్) సూర్య**

గత 50 సంవత్సరాల నుండి చెన్నారావుపేట కాలనీలో పోచమ్మ గుడి వద్దకు మహిళలు బోనాలతో వెళ్లాలంటే అట్టి దారికి వెలుతురు లేక మహిళలు, ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు ఒక ప్రక్క వాన పడుతుండగా రోడ్డు బురద మాయమై వెలుతురు లేక అట్టి దారి గుండా వెళ్లడానికి నాన్న ఇబ్బందులు పడేవారు ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ సిబ్బందిని లైట్లు పెట్టమని గ్రామస్తులు వేడుకొనేవారు అలాగే గ్రామంలోని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు కూడా తాత్కాలికంగా ఆ ఒక్కరోజు మందం లైట్లు ఏర్పాటు చేసేవారు ఇలాంటి పరిస్థితుల్లో ఇట్టి ఇబ్బంది ఉన్నదని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు సామాజిక సేవకుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించగా చైతన్య వెంటనే స్పందించి పెద్ద మనసుతో పూర్తిస్థాయి పోల్స్, వైరింగ్ అయ్యేంతవరకు ఐరన్ పోల్స్, లైట్స్, కరెంటు వైర్ అందిస్తానని ముందుకు వచ్చి అట్టి సామాగ్రిని నేడు గ్రామ పెద్దలు, ఫ్రెండ్స్ యువజన సభ్యుల ఆధ్వర్యంలో పోచమ్మ గుడి వద్ద గ్రామస్తులకు అందించడం జరిగింది అనంతరం గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ ఇట్టి విషయమై శాశ్వత పరిష్కార నిమిత్తం విద్యుత్ ఐరన్ పోల్స్, వైరు, ట్యూబ్ లైట్స్ అందించిన దాతకు అలాగే గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి తన వంతు సహాయంగా తప్పకుండా సహాయం చేసే వారిని ప్రజల సమస్యల్లో నోట్లో నాలుకలాగా ప్రజల పక్షాన ఉంటూ అనేక సామాజిక కార్యక్రమాలు సహాయాలు అందించిన కృష్ణ చైతన్య కి కాలనీ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, గ్రామ పెద్ద బర్ల దేవదాస్, కన్నం ప్రభాకర్, నర్మెట సాంబయ్య సాదు నర్సింగ రావు,బొమ్మకంటి రాజు, ఆకులపెల్లి ఉప్పలయ్య,సాధు రాజు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షుడు జంగలి రాజేష్, బారెపాక నవీన్, లక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పంచామృతాలతో కన్నుల పండువగా అభిషేకం..

**కేసముద్రం,ఆగస్టు 1:**



శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించు కొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం లోని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాలతో కన్నుల పండువగా అభిషేకం, శ్రీ హెూమం, కుంకుమార్చన పూజలు ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా, హేమంతా చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమహిళా భక్తులు అధికంగా పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి, బచ్చు పరమేశ్వర్,కొయ్యగూరి యాకుబ్ రెడ్డి,అంబటి మహేందర్ రెడ్డి,బాణాల నాగరాజు, శ్రీరామ్ సంతోష్ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

**నర్సంపేట ఆగస్టు 1 మేజర్ (న్యూస్ )సూర్య**



నర్సంపేట మున్సిపాలిటీ 9 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట బిక్షపతి మరణించగా మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్,ద చంద్రమౌళి, వాసం సాంబయ్య శివరాత్రి స్వామి 4 వ వార్డు అద్యక్షులు సంపంగి సాలయ్య, యూత్ నాయకులు దొమ్మాటి సంతోష్ , వలస సత్యం పట్టణ పార్టీ ముఖ్య నాయకులు 9 వార్డు స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాథోడ్.

**నర్సింహులపేట ఆగస్టు 1 సూర్య మేజర్ న్యూస్.**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపకేంద్రము లో నిర్వహించే ఓపి, ఎ.ఎన్.ఐ, ఎన్ సి డి,రాపిడ్ ఫీవర్ సర్వే, మొదలగు అన్ని రకాల సేవ రిజిస్టర్ లను తనిఖీ చేయడంతో పాటు సీజన్ వల్ల వచ్చే వ్యాధులకు అందించే వైద్య సేవల గురించి తెలుసుకొని వారికి తగు సూచనలు ఇవ్వడంతో పాటు ఇంకా సేవా కార్యక్రమాలు మెరుగుపరుచుకోవాలని మరియు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమారి ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో ప్రజావాణి

## ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన
## పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**దేవరుప్పుల ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమమని ఎమ్మెల్యే పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తెలుసుకోవడం జరిగిందని అధికార యంత్రాంగం




యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చునీ ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారనీ ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, కొడకండ్ల మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**నెల్లికుదురు ఆగస్టు1మేజర్ న్యూస్(సూర్య)**



సామాజిక విద్రోహ దినం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేఖంగా సామాజిక విద్రోహ దినంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మరియు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ గార్ల పిలుపు మేరకు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసనవ్యక్తపరుస్తూ, మండల కేంద్రంలోని డా,, బీ.ఆర్ అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ JBSD మండల అధ్యక్షులు బొడ్డు రమేష్ మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు మండల నాయకులు పత్తి ధర్గయ్య,మయ్య వెంకన్న, మల్లేపల్లివెంకన్న,బాలు,మయ్యమధు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపులపై మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ రవీందర్ రావుకు లేదు

### -టీపీసీసీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



**ఎనుమాముల, ఆగస్టు 01, మేజర్ న్యూస్ సూర్య,**

ఫిరాయింపులపై మాట్లాడే అర్వత బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్ రావుకు లేదని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు. శుక్రవారం 14వ డివిజన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీకి వెళ్లారు అప్పుడు వెయ్యలేదు అర్వత వేటు అధికారం కోల్పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ రవీందర్ రావుకు టిడిపి బిర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ పై మహేష్ ఫైర్ అయ్యారు .రాష్టంలోని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు మాటలు నమ్మే స్థితిలో వరంగల్ జిల్లా ప్రజలు లేరన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మహేష్ అన్నారు

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి...

### మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి..



**కేసముద్రం,ఆగస్టు 1:**

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులు గా తీర్చిదిద్దాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ నందు తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం, కేసముద్ర విలేజ్ జడ్పీ హైస్కూల్ నందు ఇంగ్లీష్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ భాషలో మౌలిక సామర్థ్యాలైన చదవడం, రాయడం అనేటువంటిది విద్యార్థికి తప్పనిసరిగా వచ్చే విధంగా చూడాలని తెలుగు ఉపాధ్యాయు లను కోరారు. ప్రతి ఒక్కరూ టీచింగ్ డైరీ ని రాసుకోవాలని అదేవిధంగా బోధనా ప్రణాళికలను రూపొందించుకొని తదనుగుణంగా పాఠ్య బోధన నిర్వహించాలని పేర్కొన్నారు. బోధనలో శిక్షణ కొరకు కాంప్లెక్స్ సమావేశాలను ప్రతి ఉపాధ్యాయుడు సక్రమంగా వినియోగించు కొని దానిని పాఠశాలలో ఉపయోగించే విధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. రాజు, చీకటి వెంకట్రాం నరసయ్య,రిసోర్స్ పర్సన్ సురేష్, నెల్లికుదురు ఇనుగుర్తి కేసముద్రం మండలాల తెలుగు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలుత్వరితగతిన జరుగుతున్నందుకు హర్షిదాం



### గ్రామ శాఖ అధ్యక్షులు బండపల్లి కృష్ణ

**నెల్లికుదురు ఆగస్టు 11 మేజర్ న్యూస్(సూర్య)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఇదిరమ్మ ఇండ్లు పేదోడి సొంత ఇంటి కల నెరవేరుతుందని గ్రామ శాఖఅధ్యక్షులు బండపల్లి కృష్ణ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు గౌ. శ్రీ. పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు సభ్యులు గౌ. శ్రీ. డాక్టర్ భూక్య మురళి నాయక్ చోరువతో శుక్రవారం మండలంలోని రావిరాల గ్రామ వాసి కోరుకొప్పుల స్పందననరేష్ ఇందిరమ్మ ఇండ్లు ముగ్గు పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండపెల్లి కృష్ణ, గ్రామ కార్యదర్శికడారి ఉమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కర సాగర్,సూర్యప్రకాష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.